


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 6304220819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
జె.మోహన్ జనరల్ మేనేజర్, సెల్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:279 మంగళవారం 2-12-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## పుష్కరాలకు ముందే

# పోలవరం ప్రాజెక్టు పూర్తి

- విజన్ తోనే అభివృద్ధి – కోకాపేట భూముల ధరలే దీనికి ఉదాహరణ
- కూటమికి ప్రజాసంక్షేమమే పరమావధి
- 18 నెలల్లో పెన్షన్ల కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు
- చింతలపూడి లిఫ్ట్ పూర్తి చేసి రైతులకు నీరిస్తాం
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి చాలా ప్రమాదకరం
- ఉంగుటూరులో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**ఏలూరు జిల్లా, డిసెంబర్ 1 (లక్ష్యం ప్రతినిధి) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 నెలల్లో పెన్షన్ల పంపిణీ కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు చేశామని, దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో సంక్షేమం కోసం వ్యయం చేస్తున్న రాష్ట్రం మరొకటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పెన్షన్ల పంపిణీతో పేదల జీవితాల్లో వెలుగులు నింపామని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే అవకాశం ప్రజలు తమకు ఇచ్చారని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం గోపీనాథపట్నంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు నాగలక్ష్మి ఇంటికి వెళ్లి పింఛను అందజేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

**పింఛన్ల పంపిణీలో రికార్డు సృష్టించాం**

ఈ నెల 14వ తేదీకి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు పూర్తి అవుతుంది. ఇప్పటి వరకూ పింఛన్ల కోసం రూ. 50,763 కోట్లు ఖర్చు చేశాం. ఏటా రూ.32,143 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1 లక్షా 65 వేల కోట్లు పింఛన్ల కోసమే ఖర్చు చేస్తున్నాం. పొరుగు రాష్ట్రాలు తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, అతిపెద్ద రాష్ట్రం యూపీలోనూ ఈ స్థాయిలో అక్కడి ప్రభుత్వాలు వ్యయం చేయటం లేదు. 63 లక్షల పైచిలుకు మందికి రూ.2,739 కోట్లు పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ వంద మందిలో 13 మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతినెలా పింఛన్లు అందుకుంటున్న వారిలో 59 శాతంమంది మహిళలే. అంటే ఇప్పటి వరకు ఇచ్చిన రూ.50 వేల కోట్లలో రూ.30 వేల కోట్లు ఒక్క మహిళలకే ఇచ్చాం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు పింఛన్ అందలేదు. కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందుల లేవు. ఈ నెలలో కొత్తగా 7,533 మందికి రూ.3 కోట్లతో వితంతు పింఛన్లు ఇస్తున్నాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క నెల పింఛను తీసుకోకపోయినా ఎగ్గొట్టేవారు. ప్రభుత్వంలో 2 నెలలుగా పెన్షన్ తీసుకోని 1,39,677 మందికి రూ.114 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,325 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం. 1984లో ఎన్టీఆర్ పింఛన్లకు శ్రీకారం చుట్టారు. దాన్ని క్రమంగా పెంచుతూ ప్రస్తుతం రూ.4000 ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా బాధ్యతగా ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచనుగా పింఛను అందిస్తుంటే...గత ప్రభుత్వంలో ఐదేళ్లు ముక్కుతూ,మూలుగుతూ రూ.250 మాత్రమే పెంచారు. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**అర్హులందరికీ సంక్షేమం వర్తింపు**

ఓ వైపు సంక్షేమం అమలు చేస్తూనే మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే వారందరికీ తల్లికి వందనం కింద రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. జనాభా సమతౌల్యం కోసం ఆలోచన చేయాలి. అప్పుడే దేశం, రాష్ట్రం అగ్రస్థానంలో నిలుస్తాయి. కానీ కాలక్రమంలో జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. దీపం-2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.85 కోట్ల సిలిండర్లు ఉచితంగా అందించాం. ఇందుకోసం రూ. 2,104 కోట్లు ఖర్చు చేశాం. స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సులో నేటి వరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారు. గత ఐదేళ్లలో స్కూళ్లలో కనీసం సరిపడా టీచర్లు కూడా లేరు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

**అన్నదాత అభివృద్ధికి పంచ సూత్రాలు**

వ్యవసాయం చేసే రైతు నష్టపోకుండా ఉండేందుకు పంచ సూత్రాలు అమలు చేస్తున్నాం. వాటర్ సెక్యూరిటీ, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు ద్వారా సాగును లాభసాటి చేసేందుకు ప్రణాళిక అమలు చేస్తున్నాం. డిసెంబర్ 3వ తేదీన రైతన్నా మీకోసం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. సమాజంలో ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. వాటికి తగ్గనట్లు మనం కూడా సాగు విధానం మార్చుకోవాలి. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలి. ఆరోగ్య సమస్యల భయంతో ప్రపంచవ్యాప్తంగా అన్నం తినే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. సమీకృత వ్యవసాయ విధానాలను అవలంబించాలి. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. ఆక్వా కల్చర్ అభివృద్ధి చెందేందుకు రూ.850 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుంది. ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లోనే డబ్బులు రైతుల అకౌంట్లలో వేస్తున్నాం. జిల్లాలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తున్నాం. కొబ్బరి, కోకో, కాఫీ లాంటి పంటలకు ఈ ప్రాంతం అనువైనది. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు కూడా రావాలి. దశాబ్దాలుగా నెలకొన్న కొల్లేరు సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తాం. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం. అన్ని చెరువులకు నీరందిస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ప్రైవేటు ఆలయాలపై

# ప్రత్యేకదృష్టి పెట్టండి

- పండుగల సీజన్ వస్తోంది...రద్దీ ఉంటుంది
- ఆలయ నిర్వాహకులు చేసే ఏర్పాట్లపై పర్యవేక్షణ పెట్టండి
- ఆలయానికి వచ్చే భక్తుల రద్దీపై ముందుగా తెలిపి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలి
- అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశం



**అమరావతి, డిసెంబర్ 1 (లక్ష్యం ప్రతినిధి) :** రాష్ట్రంలోని ప్రైవేటు ఆలయాలు, అందులో భక్తుల రద్దీ పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్‌లో ఆ సంస్థ కార్యకలాపాలు, పీపుల్స్ పర్సెప్షన్‌పై ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోబోయే రోజుల్లో వరుసగా పండగలు, ప్రత్యేక పర్వదినాలు వస్తున్నాయి, కాబట్టి అన్ని ఆలయాల్లోనూ భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని చెప్పారు. జిల్లాలో అధికారులు తమ తమ పరిధిలో ఉన్న ప్రైవేటు ఆలయాల పర్యవేక్షణపైన కూడా దృష్టి సారించాలన్నారు. ప్రైవేటు ఆలయాల నిర్వాహకుల నుంచి పండుగలు, పర్వదినాల సమయంలో ఆయా ఆలయాలకు ఎంత మంది భక్తులు రావచ్చు, రద్దీ నియంత్రణకు ఆలయ నిర్వాహకులు చేపడుతున్న చర్యల గురించి ముందుగా అధికారులకు తెలియజేయాలని ఆదేశిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు.

## ఆరోగ్యకర సమాజంతోనే

# వికసిత్ భారత్, స్వర్ణాంధ్రలు సాధ్యం

- నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లాల పీహెచ్సీలలో ఏఆర్టీ మందులు
- 42 వేల మంది హెచ్ఐవీ బాధితులకు పెన్షన్లు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్




**అమరావతి, డిసెంబర్ 1 (లక్ష్యం ప్రతినిధి) :** రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష్యంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. వరల్డ్ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రం లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల గతంలో ఉన్న 2.34 శాతం పాజిటివిటీ రేటు పది సంవత్సరాలు అయ్యేటప్పటికి 0.58 శాతానికి తగ్గిందన్నారు. పది సంవత్సరాల క్రితం 25 వేల కొత్త కేసులు నమోదు అయితే పది సంవత్సరాల్లో 13,000 కేసులకు తగ్గిపోయాయన్నారు. ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉంటూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో అవగాహన కలిగించడం కారణంగా హెచ్ఐవి పాజిటివిటీ రేటు 0.10 శాతం నుండి 0.04 శాతం కు తగ్గిందన్నారు. ప్రభుత్వాలు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు కారణంగా పాజిటివిటీ రేటు తగ్గించగలిగామన్నారు. రూ. 35 వేల నుంచి రూ. 40 వేల ఖరీదు చేసే యాంటీ రెట్రో వైరల్ థెరపీ మందుల్ని ఉచితంగా 59 ఏఆర్టీ సెంటర్ల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. పాజిటివిటీ నిర్ధారణకు కన్ఫర్మేటరీ సెంటర్లకు వెళ్ళడానికి ప్రజలకు సోషల్ స్టిగ్మా వల్ల ముందుకు రాని కారణంగా వారి ఇళ్ళ దగ్గరికే వెళ్ళడానికి లేదా సుదూర ప్రాంతాల్లో చేరడానికి వీలులేని అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన కల్పించి అక్కడ పరీక్షలు చేయడం కోసం 15 మొబైల్ ఐసిటిసిలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో తీసుకురాగలిగామన్నారు.

# దేశంలో

## రూ. 4వేలు పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

- ఎలాంటి ఆధారం లేని నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు గొప్పవరం.
- జిల్లాలో 2,60,036 మందికి రూ 113.72 కోట్లు పంపిణీ.
- వృద్ధులు తలెత్తుకొని జీవించేలా చేసిన కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...



**నూజివీడు, డిసెంబరు 1 (లక్ష్యం ప్రతినిధి) :** నూజివీడు మండలం మర్రిబందం గ్రామంలో ఉదయం 7గంటలకే అవ్వ తాతలు, దివ్యాంగులు, వితంతువులు, తదితర ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఇంటింటికి స్వయంగా వెళ్ళి నిరాధారణకు గురైన నిరుపేదల మంచి చెడు యోగక్షేమాలను, ఆరోగ్య వివరాలను, గ్రామ, కుటుంబ సమస్యలను అడిగి తెలుసుకుని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లబ్ధిదారులకు నగదును స్వయంగా అందజేశారు. ముందుగా గ్రామ ప్రజలు, మహిళలు,మంత్రికి ఘనస్వాగతం పలికారు. 3

## కేరళ సీఎం పినరయి విజయన్ కు

# ఈడీ షోకాజ్ నోటీసులు.

**త్రివేంద్రమ్, డిసెంబర్ 1:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాకిచ్చింది. విజయన్ తో పాటు ఆయన వ్యక్తిగత కార్యదర్శి అబ్రహం, ఆర్థిక శాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. విదేశీ మారకపు నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఈ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు సమీకరించే ప్రభుత్వ సంస్థ కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ (కేఐఐఎఫ్ బీ) 2019లో జారీ చేసిన మసాలా బాండ్‌ల వ్యవహారంలో ఈ నోటీసులు జారీ చేసింది. నిధుల సేకరణలో ఫెమా మార్గదర్శకాలను పాటించలేదన్న ఈడీ ఆరోపణల 3

## రెండు నెలల్లో

# ఏఐ యూనివర్సిటీ ప్రారంభం

## – ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**హైదరాబాద్, డిసెంబర్ 1 (లక్ష్యం ప్రతినిధి) :** ప్రపంచంలోని అత్యుత్తమ యూనివర్సిటీల సాంకేతిక సహకారంతో మరో రెండు నెలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సాఫ్ట్ వేర్ రంగంలో పనిచేస్తున్న ఇంజనీర్లు, చదువులు పూర్తి చేస్తున్న విద్యార్థులకు దీని ద్వారా నూతన నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తామని తెలిపారు. సోమవారం నాడు ఆయన కోవాసెంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా ప్రసంగించారు. ప్రస్తుతం 500 మంది ఇంజనీర్లు పనిచేస్తున్న కోవాసెంట్ మరో రెండేళ్లలో 3000 మంది ప్రతిభావంతులను ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని శ్రీధర్ బాబు చెప్పారు. ఏఐ సాంకేతిక దూకుడుతో కోడింగ్ లో ఉన్నవారు ఇతర ప్లాట్ ఫారాల్లో పనిచేస్తున్న వారు నైపుణ్యాలను పెంచుకోక తప్పని పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. వారందరికి ఏఐ యూనివర్సిటీ ద్వారా రీస్కిల్, అప్ స్కిల్స్ అందిస్తామని చెప్పారు. 2

# తాళ్ల వలసలో

## డయేరియా కేసుల నమోదుపై సీఎం చంద్రబాబు ఆరా

- తాళ్లవలసలో వృద్ధుని మరణానికి కిడ్నీ సమస్యతో పాటు మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణమన్న వైద్యారోగ్య శాఖ

**అమరావతి, డిసెంబర్ 1 (లక్ష్యం ప్రతినిధి) :** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో డయేరియా కేసులు నమోదు కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ మేరకు గ్రామంలోని పరిస్థితిని సీఎంకు వైద్యారోగ్య శాఖ అధికారులు వివరించారు. తాళ్లవలస గ్రామంలో శనివారం రాత్రి, ఆదివారం ఉదయం వరకు ఆరుగురు వ్యక్తులు అస్వస్థతకు గురవగా వారిని టెక్కలి ఆసుపత్రికి తరలించామని చెప్పారు. సోమవారం నాడు మరో ముగ్గురు ఆసుపత్రిలో చేరారని అధికారులు సీఎంకు 3

## సంక్షేమ పింఛన్ల అమలులో దేశంలోనే ఏపీ తొలి స్థానం

- కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పెన్షన్లకు రూ.34 వేల కోట్లు ఖర్చు
- గత ప్రభుత్వంలో ఒక్క స్పౌజ్ పెన్షన్ కూడా ఇవ్వలేదు

కూటమి ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లను రాయితీతో అందిస్తోంది

–ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



## ఏపీ సినిమాటోగ్రఫీలో

# నూతన శకం ప్రారంభం

- గ్లోబల్ బ్రాండ్‌గా నిలుస్తోన్న తెలుగు సినిమాలు
- దేశంలోనే సినిమా షూటింగ్ లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా ఏపీని నిలుపుతాం
- ఏపీలో సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని ఆవిష్కరిస్తాం
- భారత దేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగంలో పెట్టుబడులు పెడితే అవసరమైన ప్రోత్సాహం, భరోసా కల్పిస్తాం.. కలిసి పనిచేసి తెలుగు చలన చిత్ర పరిశ్రమలో నూతన అధ్యాయం సృష్టిద్దాం
- ఇంటిగ్రేటెడ్ ఫిల్మ్ సిటీలు, ఆధునిక ఫిల్మ్ స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, రీ-రికార్డింగ్ సౌకర్యాలను నిర్మించే వెంచర్లకు ఏపీ ప్రభుత్వం తరపున సంపూర్ణమైన మద్దతు ఇస్తాం
- ప్రతిభకు పెద్దపీట వేస్తూ త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను నిర్వహిస్తాం
- ముంబయిలో జరుగుతున్న 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్-2025'లో ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- ఫిల్మ్, టూరిజం రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై కీలకోపన్యాసం చేసిన మంత్రి దుర్గేష్




**అమరావతి, డిసెంబర్ 1 (లక్ష్యం ప్రతినిధి) :** సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఒక కొత్త అధ్యాయాన్ని రచిస్తున్నామని ఈ క్రమంలో ఏపీ సినిమాటోగ్రఫీకి కొత్త శకం ఆరంభమైందని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హోటల్ లో డిసెంబర్ 1, 2 తేదీల్లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ - 2025' లో రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఏపీలో సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని ఆవిష్కరించడానికి వేగంగా పని చేస్తున్నామని తెలిపారు. ఇది ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు తెలుగు సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక విజనరీ డాక్యుమెంట్ అని అభివర్ణించారు. భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగంలో పెట్టుబడులు పెడితే అవసరమైన ప్రోత్సాహం, భరోసా కల్పిస్తామని, కలిసి పనిచేద్దామని ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

**తెలుగు సినిమా – గ్లోబల్ బ్రాండ్:మంత్రి కందుల దుర్గేష్**

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, హిందీ తర్వాత భారతదేశంలో తెలుగు సినీ పరిశ్రమ రెండవ అతిపెద్దదిగా నిలిచిందన్నారు. ఇది జాతీయ చలనచిత్ర పరిశ్రమకు దాదాపు 20% వాటాను అందిస్తోందని స్పష్టం చేశారు. 'బాహుబలి, ఆర్ఆర్ఆర్, కల్కి 2898 ఏడీ, పుష్ప సిరీస్ లు, సలార్, ఓజీ' వంటి ప్రపంచ స్థాయి సినిమాలు కథాకథనం, విజువల్ ఎఫెక్ట్స్, నిర్మాణ నాణ్యతలో అద్భుతంగా ఉండి బాక్సాఫీస్ కలెక్షన్లలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేసి తెలుగు సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయని, తెలుగు సినిమాను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చాయని తెలిపారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 2-12-2025

# దేశంలో రూ. 4వేలు పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్





(మొదటిపేజీ తరువాయి )

ప్రజలు అడిగిన కొన్ని సమస్యలను వెనువెంటనే పరిష్కరించారు. కొందరు ఇల్లు కావాలని అడగగా వెంటనే ధరఖాస్తులు పెట్టుకోండి వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నూజివీడు మండలంలో పింఛన్లు మరియు ఇళ్ల స్థలాల అవసరం ఉన్న లబ్ధిదారులను గుర్తించి మంజూరుకు అధికార్లు చర్యలు చేపట్టాలని, మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఒకే రోజున ఒకే సారి పెద్ద ఎత్తున రూ.4వేలు పింఛన్లును సొమ్ముపెంచి ప్రతినెల ఇంటింటికి వెళ్ళి నిరుపేద కుటుంబాలను కలుసుకుని వారి యోగక్షేమాలు, కుటుంబ ఆరోగ్య ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని పింఛన్లు సొమ్ము అందజేస్తున్నామని అన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ 3 వేలు నుంచి రూ. 4 వేలుకు, దివ్యాంగులకు రూ 3 వేలు నుంచి రూ 6 వేలుకు, బెడ్ రెస్టులో ఉన్న వారికి రూ 10 వేలు, రూ 15 వేలు చొప్పున పెంచి అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, పనిచేసే ప్రభుత్వానికి, పనిచెయ్యని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఏ ఆదరణ లేక నిరాధారణకు గురైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పట్ల కూటమి ప్రభుత్వానికి మానవత్వం ఉందన్నారు. గత ప్రభుత్వం హంగుఆర్భాటాలు, రంగులు మీద పెట్టిన శ్రద్ధ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులపై పెట్టలేదని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదలు ఇంటికి స్వయంగా వెళ్ళి పింఛన్లు సొమ్మును అందిస్తున్నారని గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూటమి ప్రభుత్వాన్ని దీవించిన అన్ని వర్గాలు ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే అభివృద్ధి, సంక్షేమ దిశగా రాష్ట్రానికి మంచి ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం కేవలం బటన్ నొక్కి డబ్బులు పంచడమే గొప్ప పని అని ప్రసారం చేసిందని, కానీ కూటమి ప్రభుత్వం సంక్షేమం తో పాటు అభివృద్ధి రెండు కళ్ళుగా అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. రాష్ట్రంలో బహుళ జాతి సంస్థలను స్థాపించి యువతకు ఉద్యోగ కల్పన మరియు రాష్ట్ర అభివృద్ధికి బాట వేసిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే బహుళ జాతి సంస్థలు సుమారు.లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టి అనేక సంస్థలు స్థాపించాయని తద్వారా రూ. 6లక్షల ఉద్యోగ కల్పన జరిగిందన్నారు. సుమారు.16 వేల ప్రభుత్వ ఉపాధ్యాయుల నియామకాలు జరిగాయని తెలిపారు.ప్రతీ ఏడాది డి, ఎస్, కి. ప్రకటన చేసి తద్వారా వేల ఉపాధ్యాయ ఉద్యోగ నియామకం జరుగుతుందన్నారు.రానున్న 5 సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగ కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో యంపిడివో వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయ, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాసు, గ్రామ నాయకులు రాము, కూటమి నాయకులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి హాయంలో క్రీడలకు మహర్దశ




**గుంటూరు డిసెంబర్ 1 (లక్ష్యం న్యూస్ )**
ఐదేళ్ల వైసిపి హాయంలో క్రీడారంగం నిర్వీర్యమై, అవినీతి నిలయంగా నిలిచిందని, అయితే నేడు కూటమి ప్రభుత్వం ,క్రీడలకు విశేషప్రోత్సాహాన్ని ఇస్తుందని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు, ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ,గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం బి.ఆర్. స్టేడియంలో రాష్ట్రస్థాయి, రెండు రోజుల పారా బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతులకు నిర్వహిస్తున్న ఈ పోటీలనుకొద్దిసేపు వీక్షించారు. దివ్యాంగ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఎండిభరణితో కలిసి బిఆర్ స్టేడియం లో జరుగుతున్న క్రీడా వ్యవహారాలను పరిశీలించారు. దివ్యంగా క్రీడాకారులకు నిర్వహిస్తున్న వీల్ చైర్ ,అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభవంతమైన నైపుణ్యాన్ని కనబరిచిన క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా రవి నాయుడు, నసీర్, గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడారు.ఆంధ్ర ప్రదేశ్ ను కుటమి ప్రభుత్వం క్రీడా హబ్ గా మారుస్తుందని అన్నారు. అలాగే బిఆర్ స్టేడియం కు రాష్ట్రంలోనే తలమానికగా నిలిచే స్టేడియం గా తీర్చిదిద్దబోతున్నట్లు వెల్లడించారు .దివ్యాంగుల సమగ్ర సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. దివ్యాంగులు, సకలంగుల కంటే దీటుగా క్రీడా ప్రతిభను చూపడం హర్షదాయకమన్నారు. భవిష్యత్తులో అన్ని క్రీడలు బిఆర్ స్టేడియంలో నిర్వహించేలా కేంద్ర నిధులతో స్టేడియం ను అగ్రస్థానంలో మలుస్తామని రవి నాయుడు, నసీర్ అహ్మద్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, సాప్ ఎండి భరణి ,డిఎస్డివో ఫరూక్ ప్రకటించారు.

# పేద ప్రజలకు కొండంత భరోసానిస్తున్న ఎన్టీఆర్ భరోసా






**లక్ష్యం న్యూస్ (మునిసిపల్ కార్పొరేషన్ గుంటూరు)**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న %చీ=% భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నగరంలోని 33వ డివిజన్ లోని దేవపురం నందు పరిశీలించి, అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లను పంపిణీ చేస్తున్న గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) గారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 33 వ డివిజన్ అధ్యక్షులు పోపూరి నరేంద్ర, రాష్ట్ర టిడిపి పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కసుకుర్తి హనుమంతరావు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు పెద్ది విక్రమ్, %చీణా% కూటమి నాయకులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పావు కాసు కారు కోతల ఆపు

- మాచర్ల పిన్నెల్లి హత్యాకాండ గురించి నీకేం తెలుసు?
- విగ్రహాల దొంగకు మరో దోపిడి దొంగ తోడు అన్నట్లు కాసు స్క్రిప్ట్.
- కాసు మహేష్ రెడ్డిపై ఎమ్మెల్యే జూలకంటి ద్వజం

**మాచర్ల ఇంచార్జ్ : 01 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**
అర్థంపర్థం లేని అసత్య ఆరోపణలు చేస్తూ కారు కోతలు కూస్తే నాలుక కోస్తామని మాజీ ఎమ్మెల్యే కాష్ మహేష్ రెడ్డి పై మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలల్లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సాగించిన హత్యాకాండ నీకేం తెలుసనని కాసును ఉద్దేశించి ప్రశ్నించారు. అన్ని వర్గాల పైన పిన్నెల్లి సోదర్లు సాగించిన దమనకాండకు అన్ని రుజువులు ఉన్నాయని, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంటే నీ సన్నాయి నొక్కులు ఏంటి అని నిలదీశారు.. పిన్నిలి సోదరులపై అక్రమ కేసులు పెట్టి ఇరికిస్తున్నారని నువ్వు మాట్లాడటం హాస్యస్పదమన్నారు. ఉన్నావ్ నరేంద్ర కేసులో ఎరపతినేని శ్రీనివాసరావుని ఎలా ఇరికించారని సూటిగా ప్రశ్నించారు. కాసు కన్వెన్షన్, మెమోరియల్ ట్రస్ట్ పేరుతో నువ్వు చేస్తున్న సామాజిక దోపిడి, గోల్మాల్, అవినీతిపై సిబిఐ, ఈడి ఎంక్వయిరీ కోరుతామన్నారు. పిన్నెల్లి ఒక విగ్రహాల దొంగ అని ఈ దొంగకు సామాజిక దోపిడీదారుడైన కాసుల రెడ్డి తోడయ్యారని ఎద్దేవా చేశారు. మాచర్లలో జరుగుతున్న అభివృద్ధిపై కాసు, పిన్నెల్లి సిద్ధమా అని సవాల్ విసిరారు. దోపిడి దొంగకు వైసీపీలో జిల్లా అధ్యక్షుడు ఇవ్వటం శోచనీయం విమర్శించారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకొని, ఎవరో ఇచ్చిన స్క్రిప్టు చదవకుండా సత్యం గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. ఈ సమావేశంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# కేరళ సీఎం పినరయి విజయన్ కు ఈడీ షోకాజ్ నోటీసులు.

(మొదటిపేజీ తరువాయి )

నేపథ్యంలో ఈ వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అసలు ఏంటీ వివాదం..కేరళలోని మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి కేఐఐఎఫ్ బీ 2019 లో లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో సుమారు రూ.2,150 కోట్ల విలువైన మసాలా బాండ్ లను జారీ చేసింది. ఈ నిధుల సమీకరణ మరియు వాటి వినియోగంలో ఫెమా నిబంధనలను పాటించలేదని, ఆర్బీఐ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించిందనేది ప్రధాన ఆరోపణ. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన కేఐఐఎఫ్ బీ.. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ మార్కెట్ల నుండి నేరుగా రుణాలు తీసుకోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(1)కి విరుద్ధమని కాగ్ తన నివేదికలో పేర్కొంది. అయితే, కేఐఐఎఫ్ బీ తన కార్యకలాపాలు చట్టబద్ధంగా, ఆర్బీఐ మార్గదర్శకాలకు లోబడి ఉన్నాయని, ఈ అప్పులు రాష్ట్ర బడ్జెట్ పరిధిలోకి రావని వాదించింది.

# తాళ్ల వలసలో డయేరియా కేసుల

## నమోదుపై సీఎం చంద్రబాబు ఆరా

(మొదటిపేజీ తరువాయి )

బాధితులంతా వేర్వేరు కుటుంబాలకు చెందినవారని, ప్రస్తుతం ఆసుపత్రిలో ఐదుగురు చికిత్స పొందుతూ కోలుకుంటున్నారని, ముగ్గురు డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. అయితే చిన్నారావు (70) అనే వృద్ధుడు చికిత్స పొందుతూ ఆదివారం మరణించారని తెలిపారు. చిన్నారావు మృతికి డయేరియా కారణం కాదని వైద్యారోగ్య శాఖ అధికారులు చెప్పారు. చిన్నారావు మూత్రపిండాల వ్యాధితో బాధపడేవారని... మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ వల్ల గుండెపోటు వచ్చి మృతి చెందారని వైద్యులు నిర్ధారించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. గ్రామంలో ఉన్న ఒక బావి ద్వారా 5 పబ్లిక్ కుళాయిలకు నీటి సరఫరా అవుతోందని... అలాగే మరో 2 చేతి పంపుల నీరు సరఫరా అవుతోందని వివరించారు. ఈ నీటిని %=ఔ% ద్వారా పరీక్షించగా, ఎక్కడా కలుషితం లేదని, నీరు తాగడానికి సురక్షితమేనని తేలిందని అధికారులు చెప్పారు. అయినా ముందు జాగ్రత్త చర్యగా బావి నుంచి నీటి సరఫరాను నిలిపివేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా పంచాయతీ ఆఫీసర్, %ాజు (=ఔ%) క్షేత్రస్థాయిలోనే ఉండి పారిశుధ్యం, నీటి సరఫరాను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. డయేరియా ప్రబలడానికి గల అసలు కారణాన్ని కనుగొనేందుకు డిప్యూటీ %ణవీసూ%, ఎపిడెమియాలజిస్ట్ గ్రామంలోనే ఉండి పరిశీలిస్తున్నారని అధికారులు తెలిపారు. వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాయని అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. తాళ్లవలస గ్రామస్థులు ఎందుకు అనారోగ్యం పాలవుతున్నారో గుర్తించాలని సీఎం ఆదేశించారు. గ్రామస్థులకు సరఫరా అయ్యే నీటిలో ఎక్కడైనా మలినాలు కలుస్తున్నాయా...? లేక ఇతర కారణాలా...? అనేది విశ్లేషించాలని సూచించారు. గ్రామస్థులందరికీ సురక్షితమైన మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు... సమీప గ్రామాలపైనా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# సంక్షేమ పింఛన్ల అమలులో దేశంలోనే ఏపీ తొలి స్థానం






(మొదటిపేజీ తరువాయి )

**అద్దంకి, డిసెంబర్ 1 (లక్ష్యం ప్రతినిధి) :**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని సంక్షేమ ప్రభుత్వం పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇచ్చేందుకే రూ.34 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి మండలం, మైలవరం గ్రామ పంచాయితీ పరిధిలోని ఏలేశ్వరపాలెంలో సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి సంక్షేమ పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ప్రభుత్వ పథకాలు అన్నీ అందుతున్నాయా... సచివాలయ సిబ్బంది సరిగా ఇస్తున్నారా అంటూ ప్రజల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం స్పౌజ్ పింఛన్లను ఒక్కటి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు లక్ష ఎనిమిది వేల స్పౌజ్ పింఛన్లను మంజూరు చేసినట్లు వివరించారు. సంక్షేమ పథకాల అమలుకు కేరాఫ్ గా సీఎం చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో సుమారు 65 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మైలవరం గ్రామ పంచాయితీ పరిధిలో ఒక రైతుకు సబ్సిడీపై ట్రాక్టర్ ను ఈ సందర్భంగా అందజేశారు. అన్నదాతకు ఉపయుక్తంగా ఉండాలని 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను అందజేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అయితే 100 శాతం సబ్సిడీతో కొన్ని వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు చేసి కూడా రైతులకు డబ్బులు ఇవ్వకుండా మొండి చెయ్యి చూపితే., కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ధాన్యం కొనుగోలు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆయన వెల్లడించారు.

**ప్రభుత్వ విద్యాలయాల్లో మరింత మెరుగైన విద్య....**

అద్దంకి మండలంలోని మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 162 మంది విద్యార్థులకు సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి సైకిళ్లను ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు సైకిళ్లను అందించడంలో ఆర్థిక సహాయం చేసిన %చీ=జుణజూ్రా, ఞూూ×ూ% సంస్థలను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. %ఞూూ×ూ% సేవా సంస్థ అద్దంకి నియోజకవర్గం వ్యాప్తంగా సైకిళ్ల పంపిణీకి ముందుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. సైకిళ్ల పంపిణీ సందర్భంగా విద్యార్థులతో మంత్రి గొట్టిపాటి ముచ్చటించారు. ప్రైవేటు విద్యకు ధీటుగా, డిఎస్సీ ద్వారా 16,300 మంది వెల్ క్వాలిఫైడ్ ఉపాధ్యాయలను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశామని ఆయన తెలిపారు. విద్యార్థులు అందరూ కష్ట పడి చదవాలన్నారు. ఉద్యోగాల కోసం పోటీతత్వం పెరిగిందని మంత్రి గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు అందరూ 500 పైగా మార్కులు తెచ్చుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు సక్రమంగా పాఠశాలలకు రావడం కోసమే, అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 5,300 మందికి పైగా ఉచితంగా సైకిళ్లను అందించామని మంత్రి తెలిపారు.

**మరింత నాణ్యంగా మధ్యాహ్న భోజనం...**

విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని మరింత నాణ్యంగా అందిస్తామని మంత్రి గొట్టపాటి స్పష్టం చేశారు. మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి తనిఖీ చేశారు. ఆహార నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆహారం మరింత నాణ్యంగా ఉండాలని మధ్యాహ్న భోజన పథక నిర్వహకులకు స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలును కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందన్నారు. భోజన నాణ్యతను విద్యార్థుల తల్లిదండ్రులూ పరిశీలించాలని వారికి సూచించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో కూటమి నేతలతో పాటు, సైకిళ్ల పంపిణీలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 2-12-2025

# త్రినేత్ర లఘు చిత్రం తొలి షెడ్యూల్ ప్రారంభం



**తెనాలి, డిసెంబరు 1, ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )**
నేర ప్రవృత్తిలో హంతకుడిని పట్టుకునే ఇతివృత్తంతో డైరెక్టర్ కె.శశి కిరణ్ సారధ్యంలో రూపు దిద్దుకుంటున్న త్రినేత్ర లఘు చిత్రం షూటింగ్ సోమవారం స్థానిక మార్కెట్ యార్డ్ లో ప్రారంభించారు. కథాంశంలో నేరస్తుడిని పట్టుకునేందుకు ముగ్గురు అధికారులు చేతులెత్తేయడంతో, నాలుగో ప్రత్యేక అధికారిగా శశికిరణ్ షూటింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నటులు సిద్దు ,కోటా రమేష్, పి.మణికంఠ . కెమెరామెన్ లు, టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

# సీ పి ఎం నందిగామ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి ప్రజల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం




**నందిగామ డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్**
సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ ప్రధానంగా నందిగామ పట్టణంలో 18వ వార్డులో కోరిగుంటలో 15 కుటుంబాలు నివాసం వుంటున్నారు ఇటీవల కాలంలో వర్షాల వల్ల ఇళ్ల మధ్యలోకి నీరు చేరి,ఎటువైపు పోయే మార్గం చూడలేక,నీరు వలన దోమలు, డయేరియా వచ్చే ప్రమాదంలో ఉంది.తక్షణమే ఆ నీరు బయటకు పోయే మార్గం చూడాలని కోరుతున్నాను.జీడిఎంఎం కాలేజీ దగ్గర సప్ట మొత్తం కృంగిపోయి.కొద్ది వర్షానికి కూడా రాకపోకలు నిలిచిపోతున్నాయి సప్ట పైకి లేపి ప్రజలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలి.తుఫాను వల్ల రామన్నపేట రోడ్లన్నీ గుంటలమయమయ్యాయి. తక్షణమే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆ రోడ్లు మరమ్మత్తులు చేయాలి.ప్రతిరోజు నందిగామ పట్టణంలో ప్రజలకు మంచినీరు అందించాలి.వీధిలైట్లు ప్రధాన రహదారిలో కూడా వెలగటం లేదు. కావున తక్షణమే మున్సిపల్ కమిషనర్ గారు నందిగామ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నందిగామ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసీం, జి.గోపినాయుక్,బి.లాజర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహనే ప్రధాన ఆయుధం

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**నందిగామ డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్**
నందిగామ పట్టణంలోని డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో సోమవారం నాడు ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.ఆసుపత్రి ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగింది. ఇందులో వైద్య సిబ్బంది, నర్సులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెంపొందించడం, అపోహలను తొలగించడం, సురక్షితమైన జీవనశైలి పాటించాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేసే నినాదాలు వినిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, “ఎయిడ్స్ వ్యాధిపై భయం కంటే, అవగాహన ఎంతో ముఖ్యము. సరైన సమాచారంతోనే ఈ వ్యాధిని నియంత్రించవచ్చు. ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి” అని అన్నారు. ప్రభుత్వం వైద్య రంగానికి, ముఖ్యంగా వ్యాధుల నియంత్రణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, డాక్టర్లు, పరిపాలనా సిబ్బంది, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# 18 వ వార్డు లో డిసెంబర్ పించెను పంపిణి



**నందిగామ డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్**
నందిగామ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో 18 వ వార్డు సచివాలయ ఎడ్మిన్ సురేష్ తో కలిసి పెన్షన్ పంపిణీ చేస్తున్న 18వ వార్డు ఇంచార్జ్ తోటకూర సూర్యనారాయణ,ఉపాధ్యక్షుడు పోపూరి కొండలరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముక్కోటి కి నెల ముందే భారీ కేడ్ల ఏర్పాటు!

**మంగళగిరి డిసెంబర్ 01 (లక్ష్యం న్యూస్)**
డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళగిరి ముక్కోటిని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం, శంకు తీర్థం కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయం నలువైపులా ఆలయ అధికారులు భారీ కేడ్ల ను ఏర్పాటు చేయించారు. సుమారు నెల రోజులు ముందుగా ఏర్పాటు చేయటాన్ని పునరాలోచించాలని పలువురు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో అసలే ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. వీటి ఏర్పాటుతో వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయి సమస్య తీవ్రత పెరిగే అవకాశం లేకపోలేదు. ముక్కోటి పర్వదినానికి వారం రోజులు ముందుగా భారీ కేడ్లను ఏర్పాటు చేస్తే సరిపోతుంది కదా! అని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# కొక్కిలిగడ్డ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**మోపిదేవి డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్**
మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 50 లక్షలు దాతల సహాయంతో సర్పంచ్ జానకి రాంబాబు పర్యవేక్షణలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. అనంతరం వైసీపీ ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిచిన గ్రామ సచివాలయం భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు,దివి మార్కెట్ వ్యవసాయ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్, జడ్పిటిసి సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, మండల కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేసాని శివుడు, పంచాయతీ ఉప సర్పంచ్ ముమ్మనేని బాబురావు, పరుచూరి దుర్గాప్రసాద్, కోట సాయి, మేడికొండ విజయ్, కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి సేవ చేయడం ఎంతో అదృష్టం: అన్నం సతీష్ ప్రభాకర్

**బాపట్ల డిసెంబర్ 01(లక్ష్యం న్యూస్)**
శ్రీ అయ్యప్ప స్వామి వారికి సేవ చేసుకునే భాగ్యం కలగడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం లో గత 41 రోజులుగా మాలదారులకు నిర్వహిస్తున్న చద్ది కార్యక్రమం ముగింపు సందర్భంగా శివాలయంలో ప్రత్యేక హెూమాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మాలదారులతో పూజలు చేశారు. చివరి రోజు చదివి ముగింపు సందర్భంగా స్వాములకు చద్ది వడ్డించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సోమేశ్వర స్వామి దేవస్థానంలో మాలదారులకు చద్ది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా గత 21



సంవత్సరాలుగా తన వ్యక్తిగత నిధులతో ప్రతి సంవత్సరం మాలదారులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో చద్ది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేలమంది స్వాములు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారని, రానున్న రోజులలో స్వామివారి కృపతో మరెన్నో మంచి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వెళ్తామన్నారు. చది కార్యక్రమాన్ని



తాను నిర్వహిస్తున్నప్పటికీ శివాలయంలో దగ్గర ఉండి అన్ని కార్యక్రమాలు విజయవంతం అవ్వడానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ పూజలలో దేవస్థానం చైర్మన్ బుర్ల రామసుబ్బారావు, గురుస్వామి కొటికం సుబ్బారావు, దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాలో అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం:కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల డిసెంబర్ 01(లక్ష్యం న్యూస్)**
దిత్వా తుఫాను కారణంగా జిల్లాలో అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దిత్వా తుఫాను కారణంగా ఎక్కడ కూడా పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. ఇటీవల కురిసిన మొంథా తుఫాను కారణంగా తీసుకున్న జాగ్రత్తలను దృష్టిలో పెట్టుకుని అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన అన్నారు. మొంథా తుఫాను కారణంగా తీసుకున్న జాగ్రత్తలపై వ్యక్తిగతంగా చాలా వివరంగా పనిచేయడమైనదని ఆయన తెలిపారు. ఇప్పుడు ఆ రకంగా అధికారులు పనిచేయాలన్నారు. గతంలో తుఫాను ఎదుర్కొన్నాం, వరి కొనుగోలు చేశాం, పురుగు మందుల ఉత్పత్తిదారుకు సంబంధించి పనులు చేయడమైనదని వీటన్నింటికి ఒక ఎస్ ఓ పి ప్రకారం ముందుకు వెళ్లినట్లు ఆయన తెలిపారు.అధికారులందరూ ఎస్ఓపి ప్రకారం ముందు వెళ్లాలన్నారు. గ్రామ సచివాలయాలలో నైపుణ్యం కలిగిన సిబ్బంది ఉన్నారని, వారికి శిక్షణ ఇచ్చి వారి సేవలను వినియోగించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రతి గ్రామ సచివాలయం ఒక యూనిట్ గా ఏర్పాటు చేసుకొని మండల స్థాయి అధికారిని సూపర్వైజర్ గా ఏర్పాటు చేసి ఒక ప్రణాళిక ప్రకారం పని చేయాలని ఆయన అన్నారు. ప్రతి శాఖకు అవసరమైన జూమ్ లైసెన్స్ కొనుగోలు చేయాలని, వాటికి సంబంధించి ప్రతిపాదనలను అందజేయాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులు నిరంతరము జూమ్ సమావేశాలను ఏర్పాటు చేస్తూ వారి పరిధిలోని మండల,



గ్రామస్థాయి అధికారులకు సూచనలు సలహాలు అందజేస్తూ, వారి పనితనాన్ని మెరుగుపరిచే దిశగా పనిచేయాలని ఆయన అన్నారు. జిల్లా అధికారులు గ్రామ పంచాయతీ స్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేసుకొని పని వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేస్తూ డాష్ బోర్డులో ఉంచాలని ఆయన అన్నారు. దిత్వా తుఫాను కారణంగా వీచే గాలులకు ఏపీఎస్పీడీసీఎల్ కు సంబంధించిన విద్యుత్ స్తంభాలు పడిపోయిన వెంటనే వాటిని పునరుద్ధరించాలని వాటి వివరాలు ఎప్పటికప్పుడు డాష్ బోర్డులో నిక్షిప్తం చేయాలని ఆయన అన్నారు. దిత్వా తుఫాను కారణంగా పంట నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో 10 శాతం కూడా వరి కోత అవలేదని, వరి దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, మండల స్థాయిలో ఒక టీం ఏర్పాటు చేసుకొని అన్ని శాఖల అధికారులతో ఒక ప్రణాళిక ప్రకారం పని చేయాలని ఆయన అన్నారు. ప్రతి మండలంలో వాగులు, కాలువలు సంబంధించి మ్యాప్ తయారు చేయాలన్నారు. అధికారులు వారి పనులను సూక్ష్మ పరిశీలనలో చేయాలన్నారు. అధికారులు వారి శాఖకు సంబంధించి పనులను ఎప్పటికప్పుడు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి వాటికి



పరిష్కార మార్గాలు చూడాలని ఆయన అన్నారు. జిల్లా అభివృద్ధికి కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసినప్పుడు ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయని ఆయన అన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో ఆ పనితనం కనపడాలన్నారు. ఒక చక్కని జిల్లా ఏర్పాటుకు అధికారులు అందరూ కృషి చేయాలన్నారు.జిల్లా అధికారులందరూ వారి కార్యాలయ సిబ్బందిని పని చేయించడంలో మీ సమర్థతను చూపించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వం డిప్యూటీ ఎంపీడీవో స్థాయి అధికారులను మండల జీఎస్డబ్ల్యూఎస్ అధికారులుగా 26 జిల్లాలకు 686 మందిని నియమించినట్లు ఆయన తెలిపారు. మండల జీఎస్టీపీఎస్ అధికారులకు ఉత్తర్వులు ఇచ్చిన వాటిలో బాపట్ల జిల్లా మొదటి జిల్లా అని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చినప్పుడు అధికారులకు ఇచ్చిన సూచన మేరకు పనులు పూర్తి చేసి ఉండాలని, సమస్యలను అధిగమించి ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఐ వి పరీక్ష చేయించుకోండిలిసురక్షితంగా ఉండండి

**గుంటూరు, డిసెంబరు 1(లక్ష్యం న్యూస్)**
ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి.పరీక్ష చేయించుకుని ఎటువంటి అపోహలు లేక సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఆరోగ్యం .. మన చేతిలో ఉందన్నారు. ఆరోగ్యమే మహా భాగమని పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినంను “హెచ్.ఐ.వి. పరీక్ష చేయించుకోండి – సమాచారం కలిగి ఉండండి – సురక్షితంగా ఉండండి” అనే నినాదంతో ఈ ఏడాది నిర్వహిస్తున్నామని తెలిపారు. హెచ్.ఐ.వి, ఎయిడ్స్ అంటు వ్యాధికాదని వాటికి గురైన వారిపట్ల వివక్ష అవసరం లేదని స్పష్టం చేశారు. వారితో కలసి తినవచ్చు, జీవించవచ్చని చెప్పారు. ఎయిడ్స్ రహిత సమాజం నెలకొల్పుటకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. హెచ్.ఐ.వి సోకిన వ్యక్తులు వివక్షత గురికాకుండా, ఆత్మ స్థైర్యంతో మంచి జీవితం గడుపుటకు హెచ్.ఐ.వి. పాజిటివ్ పీపుల్ నెట్ వర్క్ సంస్థలుజిల్లాలో పనిచేస్తున్నాయని అభినందించారు. హెచ్.ఐ.వి సోకిన వారికి క్షయ (టి.బి) పరీక్షలు చేయించుటకు హెచ్.ఐ.వి పరీక్ష కేంద్రాలను, ఏ.ఆర్.టి. కేంద్రాలను, క్షయ (టి.బి) పరీక్ష కేంద్రాలతో అనుసంధానం చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలో 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో (PHCs) , 47 పట్టణ ఆరోగ్య కేంద్రాలలో (UPHCs) ప్రజలకు ఉచిత హెచ్.ఐ.వి. పరీక్షలు, సూచనలు ఇచ్చేందుకు 10 హెచ్.ఐ.వి కౌన్సిలింగ్ మరియు పరీక్షా కేంద్రాలు (Standalone ICTCs) ఏర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ ఐసీటీసీ ద్వారాను పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. హెచ్.ఐ.వి. తో జీవించే వారికి ప్రభుత్వం ఏ.ఆర్.టి. పెన్షన్ రూ.4 వేలు చొప్పున 2,634 మందికి అందజేస్తునామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ




అధికారి కె విజయ లక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 2024 లెక్కల ప్రకారం 39.9 మిలియన్లు, మనదేశంలో 2.4 మిలియన్లు (24 లక్షలు), రాష్ట్రంలో 3.14 లక్షల మంది ప్రజలు హెచ్.ఐ.వితో జీవిస్తున్నారన్నారు. గుంటూరు జిల్లాలో 2017 – 2025 (అక్టోబర్ వరకు) 12,27,289 మంది స్వచ్ఛందంగా హెచ్.ఐ.వి. పరీక్షలు చేయించుకోగా ... 11,476 మందికి హెచ్.ఐ.వి. సోకినట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. వీరిలో 11,199 మంది సాధారణ ప్రజలు, 277 మంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని చెప్పారు. గత సంవత్సరం 2024-25 లో సాధారణ ప్రజలలో 85,348 మంది హెచ్.ఐ.వి పరీక్షలు చేయించుకోగ వారిలో 1,054 (1.23%) మందికి హెచ్.ఐ.వితో ఉన్నట్లు నిర్ధారించటం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలలో 33,304 మంది హెచ్.ఐ.వి పరీక్షలు చేయించుకోగ వారిలో 25 (0.08 %) మందికి హెచ్.ఐ.వి ఉన్నట్లు నిర్ధారించటం జరిగిందని వివరించారు.హెచ్.ఐ.వి సోకిన ప్రతి గర్భిణికి 14వ వారం నుండి నూతన చికిత్స విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లి నుండి బిడ్డకు హెచ్.ఐ.వి వచ్చే అవకాశం తగ్గించవచ్చని చెప్పారు. జిల్లాలోని 5 ఏ.ఆర్.టి. కేంద్రాల ద్వారా ప్రతి నెలా మందులు వాడుతున్నారని తెలిపారు. హెచ్.ఐ.వి కి ఎక్కువగా గురయ్యే అవకాశమున్న స్వలింగ సంపర్కులు, ఫిమేల్ సెక్స్ వర్కర్లు, ట్రాన్స్ జెండర్లులో హెచ్.ఐ.వి వ్యాప్తి చెందకుండా నివారణకు జిల్లాలో 6 స్వచ్ఛంద సేవా సంస్థలు పనిచేస్తున్నాయన్నారు.హెచ్.ఐ.వి. సోకిన వ్యక్తులకు తాత్కాలిక ఉపశమనం కౌన్సిలింగ్ కేర్ సపోర్ట్ సెంటర్(CSC) కార్యక్రమం ద్వారా గుంటూరు మరియు తెనాలి డివిజన్లలో అన్ని మండలాల్లో అందజేస్తున్నామన్నారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, విరేచనాలు, చర్మవ్యాధులు, ఆకలి లేకపోవడం, అస్వస్థతకు గురైనా తప్పకుండా హెచ్.ఐ.వి, టి.బి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుంగిపోయి ప్రమాదకరంగా మారిన నడకుదురు యార్లగడ్డ ప్రధాన రహదారులు

## ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని ఆందోళన చెందుతున్న ప్రయాణికులు







**చల్లపల్లి డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్**
లక్షలాది రూపాయల ఖర్చుతో నిర్మించిన రహదారులు అతికొద్ది కాలంలోనే దెబ్బతినే పరిస్థితి నెలకొంది కొన్ని సంవత్సరాల తరబడి ఆయా ప్రాంతాల్లోనే ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారుల చుట్టూ దెబ్బతిన్న రహదారులను అభివృద్ధి చేయండి మహా ప్రభు అంటూ ప్రదక్షిణాలు చేసిన కలిసి మొరపెట్టుకున్న ఉపయోగం లేకుండా పోయింది గత సంవత్సరం ఫలితాలు ఆర్ అండ్ బి అధికారులు గుంటలుగా ఏర్పడిన చోట మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారు తరువాత రహదారి అభివృద్ధి పేరుతో కొంతమేరకు నిర్మాణం చేపట్టారు కానీ అతికొద్ది కాలంలోనే మరలా రహదారి దెబ్బ తినడం ఆ ప్రాంతాలు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి ఈ రహదారిపై వందల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి అనేకమంది మృత్యువాత పడ్డారు మరి కొంతమంది గాయాలు పాలయ్యారు అయినా ఆ రహదారి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరగలేదు. మరో ప్రక్కన అదే రహదారిపై నిత్యం వాహనాల రాకపోకలు పరిమితి మించిన లోడుతో టిప్పర్ల రాకపోకలు జరుగుతున్నాయి దీంతో మరింత గుంతల మయముగా రహదారి ఏర్పడుతుంది ఆ రహదారిపై ప్రయాణం చేయాలంటే రాత్రుల సమయంలో భయపడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది ఇది ఇలా ఉండగా వక్కలగడ్డ నుండి యార్లగడ్డ వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధి చేసిన అతి కొద్ది కాలానికి దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది కొన్ని చోట్ల రహదారి కృంగిపోయి ప్రమాదాలకు నిలయముగా మారుతున్నాయి ఆ రహదారిపై వాహనాలు ప్రయాణం చేయాలి అంటే ఏ క్షణాన్ని ఎలాంటి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని భయపడవలసిన పరిస్థితి ఏర్పడింది ఇటీవల కొన్ని వాహనాలు రాత్రుల సమయంలో ప్రయాణం అక్కడ అదుపుతప్పి పల్టీ కొట్టిన సంఘటన చోటుచేసుకుంది అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు అనేకమంది అక్కడ ప్రమాదాలకు గురైన సంఘటన కూడా ఉన్నాయి ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇప్పటికే అనేక మంది రహదారిని అభివృద్ధి చేయమని అధికారు లను కోరిన విషయం అందరికీ తెలిసిందే ఇప్పటికైనా అధికారుల స్పందించి రహదారి అభివృద్ధి చేసి ప్రమాదాలను నివారించాలని పలువురు కోరుతున్నారు.

## పించన్ల రూపంలోరూ.55వేలకోట్లు
# అందించి చంద్రబాబు చరిత్ర సృష్టించారు : ప్రత్తిపాటి





- ప్రతి ఇంటికి పెద్దకొడుకుగా ఉంటానన్న మాట నిలబెట్టుకున్న ప్రజానాయకుడు చంద్రబాబు
- రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలుంటే 67 లక్షల కుటుంబాలకు చంద్రబాబు పింఛన్లు అందిస్తున్నారు
- మనసులేని నాయకుడు జగన్ పింఛన్లలో కమీషన్ రాదనే రూ.1000 ని నాలుగేళ్లు పెంచాడు.
- రాష్ట్రవ్యాప్తంగా రూ.55వేల కోట్లు, నియోజకవర్గంలో రూ.15.82 కోట్లు పేదలకు అందించాం
- కూటమి నాయకులతో పేదల సేవలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించిన అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు డిసెంబర్ 1లక్ష్యం న్యూస్**

సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా రూ.55 వేలకోట్ల సాయం పేదలకు అందించడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు రికార్డు సృష్టంచాడని, పేదల పక్షపాత ప్రభుత్వం పనితీరు ఎలా ఉంటుందో దేశానికి చూపించాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పేదల సేవలో భాగంగా సోమవారం ఆయన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. పట్టణంలోని 30, 31 వార్డులతో పాటు చిలకలూరిపేట మండలం రాజాపేట, నాదెండ్ల మండలం మల్లయ్యపాలెం, యడ్లపాడు మండలం కారుచోల గ్రామాల్లో పర్యటించిన ప్రత్తిపాటి.. తొలుత అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాజాపేట గ్రామంలో రూ.9.80 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణపనులకు, కారుచోల గ్రామంలో రూ.6 లక్షలతో చేపట్టిన ప్రాథమిక పాఠశాల భవనం మరమ్మతుల పనులకు శంకుస్థాపన చేశారు. తరువాత పేదల ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. లబ్ధిదారులకు పింఛన్లు అందించి ప్రభుత్వ పథకాలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం పలుచోట్ల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తొలుత పింఛన్ల అందించిన అనంతరం పట్టణంలో మీడియాతో మాట్లాడారు.

### మేనిఫెస్టో అమల్లో చంద్రబాబు కూటమిప్రభుత్వాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారు

పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు పట్టువదలని విక్రమార్కుల్లా పనిచేస్తున్నారని, విశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా ఆకర్షించిన రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో కలిగే ప్రయోజనాల్ని ప్రజలకు అందించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రతి ఇంటికి పెద్దకొడుకుగా అండగా ఉంటానన్న హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారని, మేనిఫెస్టో హామీల అమల్లో కూటమిప్రభుత్వాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు.. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలుంటే 67 లక్షల కుటుంబాలకు చంద్రబాబు పింఛన్లు అందిస్తున్నారన్నారు. దేశంలో 28 రాష్ట్రాలుంటే 25 రాష్ట్రాలు రూ.1000 లోపు మాత్రమే పింఛన్లు అందిస్తున్నాయన్నారు.

### 25 రాష్ట్రాల్లో రూ.1000 లోపే సామాజికపింఛన్లు.

దేశంలో 25 రాష్ట్రాల్లో మాత్రమే రూ.1000 లోపు మాత్రమే పింఛన్లు ఇస్తున్నట్టు చెప్పిన ప్రత్తిపాటి. ఒక్క ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే చంద్రబాబు ప్రభుత్వం పేదలకు రూ.4 వేలకు పైబడి పింఛన్ అందిస్తోందన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, వివిధ రకాల వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలకు పింఛన్లు మంజూరు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయన్న ప్రత్తిపాటి.. తమ వద్ద డబ్బులుంటేనే ప్రజల కొనుగోలు శక్తి పెరిగి.. వివిధ మార్గాల్లో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. ఈ నెల పంపిణీతో ప్రభుత్వం రూ. 55వేల కోట్లను పింఛన్ల రూపంలో పేదలకు అందించి చరిత్ర సృష్టించిందన్నారు.

### కమీషన్ రాదనే జగన్ పింఛన్ల చెల్లింపులో పేదలకు అన్యాయం చేశాడు

మనసులేని నాయకుడు, పేదలకు మంచి చేయడానికి మనసొప్పని నాయకుడు గనుకే జగన్ పింఛన్ల పంపిణీలో ప్రజలకు తీవ్ర అన్యాయం చేశాడని ప్రత్తిపాటి చెప్పారు. తనకు కమీషన్ రాదనే రూ.1000 పింఛన్ పంపిణీని రూ.250 చొప్పున పెంచి నాలుగేళ్లు సాగదీశాడన్నారు. పింఛన్ల పంపిణీలో తన జేబు నిండదనే.. జగన్ పేదల సంక్షేమం అమల్లో పూర్తి దుర్బుద్ధి.. దురాలోచనతో వ్యవహరించాడని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. చంద్రబాబు మాటకు కట్టుబడితే జగన్ తన హామీల్ని విస్మరించి రాష్ట్రానికి, ప్రజలకు చెప్పలేని ద్రోహం చేశాడన్నారు. జగన్ కు సాధ్యం కాని వాటిని చంద్రబాబు కేవలం 17 నెలల్లోనే చేసి చూపించాడని, అధికారంలోకి రాకముందే జగన్ హాయాంలోని 3 నెలలకు కలిపి ఒకేసాని పింఛన్లసొమ్ము పేదలకు అందించి వారి ముఖాల్లో వెలుగులు నింపాడన్నారు.

### ఒక్కరోజే రూ.15.82 కోట్లు పేదలకు అందించాం.

కూటమిప్రభుత్వ అండతో నియోజకవర్గంలోని పేదలు, ముఖ్యంగా పింఛన్ లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని, వారి ముఖాల్లో ఆ వెలుగులు చూడటం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు రేయిం బవళ్లు రాష్టం..ప్రజల గురించే ఆలోచిస్తున్నాడని ప్రత్తిపాటి చెప్పారు. సోమవారం ఒక్కరోజే నియోజకవర్గ వ్యాప్తంగా రూ.15.82,27,000లు (రూ.16కోట్లు) పించన్ల రూపంలో పేదలకు అందచేశామన్నారు. ముందుగా పట్టణం లో 11,044 మందికి రూ.4.78 కోట్లు, యడ్లపాడు మండలంలో 7,786 మంది లబ్ధిదారులకు రూ.3,34,78,000లు, చిలకలూరిపేట మండలంలో 8,428 మందికి రూ.3,64,14,500లు, నాదెండ్ల మండలంలో 9,367 మంది అర్హులకు రూ.4,05,34,500లు అందించినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు.

### చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ల కష్టం..కేంద్ర ప్రభుత్వ సహకారంపై ప్రజలు ఆలోచించాలి : తోట రాజా రమేశ్ జనసేన ఇన్ ఛార్జ్





కూటమి ప్రభుత్వాన్ని రాష్ట్రప్రజలు చిరకాలం ఆదరించాలని, అప్పుడే వారి ఆశలు..ఆకాంక్షలు నెరవేరుతాయని, దేశంలో ఎన్నడూ లేని విధంగా కూటమిప్రభుత్వం పేదలకోసం రూ.50వేల కోట్లకు పైగా పింఛన్ల రూపంలో ఇవ్వడం గర్వించాల్సిన అంశమని నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ తోట రాజా రమేశ్ అన్నారు. మనసున్న నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అమలుచేస్తున్న పథకాలు, రాష్ట్ర అభివృద్ధికోసం పడుతున్న కష్టానికి కేంద్రప్రభుత్వ సహకారాలు ఉండటంపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో గానీ, ప్రజలకు అండగా నిలవడంలో గానీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పనితీరుపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని రమేశ్ తెలిపారు.

కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు,బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కందిమళ్ల రఘురామారావు , మద్దినేని సుబ్బారావు, మద్దిబోయిన శివ, షేక్ మస్తాన్ వలి, ముల్లా కరీముల్లా, గంజి శ్రీనివాసరావు, పోపూరి వెంకయ్య, మద్దూరి శ్రీనివాస రెడ్డి, వార్డు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, ఎంపీడీవోలు, ఎమ్మార్వో లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పించన్లు పంపిణీ చేసిన కలెక్టర్



**గుంటూరు, డిసెంబరు 1(లక్ష్యం న్యూస్)**

ఎన్.టి.ఆర్ భరోసా పించన్లను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సోమవారం ఉదయం పంపిణీ చేశారు. ఏ.టి. అగ్రహారం నాగవ లైన్ లో ఝాన్సీ మాతా ఓల్డ్ ఏజ్ హెూమ్ (వృద్ధుల ఆశ్రమం) లో నివసిస్తున్న వయోవృద్ధులను ఆప్యాయంగా పలకరించి పించన్లను అందించారు. జిల్లా కలెక్టర్ వృద్ధుల ఆశ్రమంలో నివసిస్తున్న వారితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎన్.టి.ఆర్ భరోసా పించన్లను అందిస్తుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో మొత్తం 2,56,904 మంది పింఛనుదారులకు రూ. 111.34 కోట్లు పంపిణీ జరుగుతుందని చెప్పారు. జిల్లా మొత్తం పింఛన్లలో వృద్ధాప్యపు పింఛన్లు 1,18,174., వితంతువులు 70,112., చేనేతకారులు 3,862., గీతకార్మికులు 443., మత్స్యకారులు 570., ఒంటరి మహిళలు 11,330., చర్మకారులు 876., హిజ్రాలు 67., హెచ్.ఐ.వి బాధితులు 2,614., కళాకారులు 77., డప్పు కళాకారులు 854., దివ్యాంగులు 24,835., వైద్య సంబంధిత పింఛనుదారులు 1667., సైనిక సంక్షేమం 28., అభయహస్తం 3,994., అమరావతి భూముల సంబంధిత 17,401 పింఛన్లు పంపిణీ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి. ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయ లక్ష్మి, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస రావు, వార్డు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రావ్య కృష్ణ ఆసుపత్రి ప్రారంభం



**చల్లపల్లి డిసెంబర్ 10 లక్ష్యం న్యూస్**

చల్లపల్లిలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రావ్య కృష్ణ హాస్పటల్ ప్రారంభోత్సవం ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఎంబీబీఎస్. ఎంఎస్.జనరల్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శీలం అశ్వనీకుమార్, ఎంబీబీఎస్. ఎండి. డెర్మటాలజీ డాక్టర్ శ్రావ్య కృష్ణ దంపతులు ఆసుపత్రిని స్థాపించారు. ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆసుపత్రిని ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ కుమారుడు కందుల కృష్ణతేజ, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, స్వచ్ఛ చల్లపల్లి సారధి, ప్రముఖ వైద్యులు డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్, డాక్టర్ సబ్బినేని భవానీప్రసాద్ – డాక్టర్ నల్లపనేని కీర్తి అతిధులుగా పాల్గొని వైద్యుల గదులు, ఐసీయూ, ఆపరేషన్ ధియేటర్లను ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనీ, మంచిపేరు ప్రఖ్యాతులు సాధించాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీ ఛైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఎంపీపీ కోట విజయరాధిక, జడ్పీటీసీ మెడబలిమి మల్లిఖార్జునరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ప్రముఖులు మండవ బాలవర్ధి, కోనేరు మారుతీ ప్రసాద్, డాక్టర్ వేణు, శీలం శ్రీరాములు, శీలం అనిల్ కుమార్లతోపాటు పలువురు వైద్యులు, పుర ప్రముఖులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్




- ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి
- సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని భరోసా

**మంగళగిరి డిసెంబర్ 01 ( లక్ష్యం న్యూస్)**

మంగళగిరి: గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరించారు.

### వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టండి

దేవాదాయ శాఖ కింద రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో ఖాళీగా ఉన్న నాదస్వరం, డోలు, శృతి, తాళం వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అఖిల భారత నాయిబ్రాహ్మణ హక్కుల పరిరక్షణ సేవ, సంక్షేమ, జాతి ప్రక్షాళన సమితి ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వివిధ దేవాలయాల్లో సంప్రదాయ నిత్య కైంకర్య సేవలు, పూజల కోసం.. నాదస్వరం, డోలు, శృతి, తాళం నేర్చుకుని, వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణులై, డిప్లమో అర్హత కలిగిన పూర్వ విద్యార్థులకు ఆయా పోస్టుల్లో అవకాశం కల్పించడంతో పాటు వయస్సు సడలింపు ఇవ్వాలని కోరారు. గత 70 ఏళ్లుగా బంజరు భూముల్లో నివాసం ఉంటున్న తమకు ఇంటి పట్టాలు మంజూరు చేసి అండగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేటకు చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన కోటావూరులో 60 కుటుంబాలు భూములు, ఇళ్లు కోల్పోయాయని.. బాధితుల సమస్యలు పరిష్కరించడంతో పాటు త్వరతగతిన నష్టపరిహార నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ముంపు గ్రామ రైతులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. గత టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో వైసీపీ పాలనలో తనపైన, తన కుటుంబంపైన 42 అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం గోవిందపల్లికి చెందిన మహాదేవి జయశంకర్ మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

# చల్లపల్లి డిప్యూటీ ఎంపీడీవో గా బాలాజీ



**చల్లపల్లి డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్**

చల్లపల్లి డిప్యూటీ ఎంపీడీవో గా ఎం బాలాజీ సోమవారం ఉదయం బాధ్యతలను చేపట్టారు మచిలీపట్నం డిపిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన బాలాజీ పదోన్నతి పై చల్లపల్లి డిప్యూటీ ఎంపీడీవో గా నియమితులయ్యారు ఆయన సోమవారం చల్లపల్లి డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలను చేపట్టగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్
## చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ




**మాచర్ల ఇంచార్జ్ : 01 డిసెంబర్( లక్ష్యం న్యూస్ )**

కార్పోరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ కార్మికులకు నష్టం చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టిందని వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, సిపిఎం నాయకులు బండ్ల మహేష్, ఎంసిపిఐ నాయకులు అబ్రహం లింకన్, ఎంసిపిఐయు నాయకులు మాచవరపు నాగేశ్వరరావు కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఎంతోమంది కార్మికుల ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుకు పాల్పడటం దుర్మార్గ మన్నారు. దీంతో కార్మికులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. 8 గంటల పని దినం చట్టాన్ని రద్దుచేసి 12 గంటలు చేసి కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం కొమ్ము కాస్తుందన్నారు.సమాన పనికి సమాన వేతనం తో పాటు కార్మికులకు నెలకు రు.21వేలు జీవితంగా ఇవ్వాలన్నారు. మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన మున్సిపల్ కార్మికులపై చిన్న చూపు ధోరణి మంచిది కాదన్నారు. కార్మికుల సేవలను నాడు కొనియాడిన ప్రధాని మోడీ నేడు వారిపై దుర్మార్గంగా వివక్షత చూపటం బాధాకరమన్నారు. 12 గంటలు పని దినంగా మార్చడంలో అర్థం లేదన్నారు. సిపిఐ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. సాయి కృష్ణ హెూటల్ ప్రాంతంలో కార్మికులతో మానవహారం గా ఏర్పడ్డారు. అనంతరం తహసిల్దార్ బి కిరణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు, కే రమణ, బి మల్లయ్య, కొణపర్తి బ్రహ్మం, కిరణ్, చిన ఏసోబు, మంగయ్య, లక్ష్మయ్య, రాము, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 2-12-2025

# కార్పొరేషన్ లో అర్జీలు స్వీకరించిన

## కమిషనర్ పులి శ్రీనివాసులు




**గుంటూరు డిసెంబరు 1 (లక్ష్యం న్యూస్)**

మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదులు స్వీకరించారు .నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ ఓబులేసు, ఇతర అధికారులు ప్రజా అర్జీలు సేకరించారు. ఆయా సమస్యలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. పరిష్కార చర్యలకు భరోసా ఇచ్చారు .ఈ సందర్భంగా పలువురు బాధితులు మీడియాకు తమ సమస్యలను తెలియజేశారు. నల్లపాడు చెరువు ప్రాంతంలో దశాబ్దాలుగా నివసిస్తున్న తమకు ,ఇటీవల కొర్నెపాడు లోని జగనన్న కాలనీలో ఇళ్లపట్టాలిచ్చారన్నారు. అయితే ఈప్పటి వరకు ఇంటి స్థలం చూపలేదని వాపోయారు. ఇప్పుడు చెరువు విస్తీర్ణానికి అధికారులు పూనుకొని, తమను ఖాళీ చేయమంటున్నారని ,తమకు కేటాయించిన స్థలాన్ని మున్సిపల్ అధికారులు చూపాలని కోరారు. బాధితుల ఆవేదన విన్న కమిషనర్ శ్రీనివాసులు వెంటనే న్యాయం చేస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. దాంతో బాధితులు వెనుజరిగారు..అలాగే వీధి దీపాలు ,రోడ్లు కాలువలు, ఇతర మౌలిక సమస్యలను పలువురు బాధితులు, కమిషనర్ కు విన్నవించారు. న్యాయం చేయాలని కోరారు. ఖాళీ స్థలాల బారి నుండి రక్షించాలని ఇంకొందరు కోరారు. మురుగునీటి కాలువలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని, ఆదేశిగా పారిశుద్ధ్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని పలువురు ఫిర్యాదు చేశారు.

# ముక్కోటి కి నెల ముందే భారీ కేడ్ల ఏర్పాటు!



**మంగళగిరి డిసెంబర్ 01(లక్ష్యం న్యూస్)**

డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళగిరి ముక్కోటిని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం, శంకు తీర్థం కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయం నలువైపులా ఆలయ అధికారులు భారీ కేడ్ల ను ఏర్పాటు చేయించారు. సుమారు నెల రోజులు ముందుగా ఏర్పాటు చేయటాన్ని పునరాలోచించాలని పలువురు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో అసలే ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. వీటి ఏర్పాటుతో వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయి సమస్య తీవ్రత పెరిగే అవకాశం లేకపోలేదు. ముక్కోటి పర్వదినానికి వారం రోజులు ముందుగా భారీ కేడ్లను ఏర్పాటు చేస్తే సరిపోతుంది కదా! అని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్టీఆర్ భరోసా - ప్రతి అర్హుడికి నిజమైన భరోసా - కృష్ణ జిల్లా రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ.



**మచిలీపట్నం డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం మండలం, కానూరు గ్రామాలలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్‌ను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం కాదు... ప్రజల పట్ల ఉన్న బాధ్యత.సమయానికి, ఇంటి దగ్గరికి పెన్షన్ అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది.ప్రజల జీవనం మరింత సులభం కావడం మా అసలు లక్ష్యం.'' అని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి స్థాయిలో కట్టుబడి పనిచేస్తోంది. వృద్ధులు, విధవలు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు వంటి అర్హులైన వారికి నెలవారీ ఆర్థిక మద్దతు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. పార్టీలకు అతీతంగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. ఎవరికీ అన్యాయం జరగకుండా, ప్రతి అర్హుడి తలుపు వద్దకే సంక్షేమం చేరేలా కట్టుబడి పని చేస్తున్నాము అని అన్నారు కానూరు గ్రామంలో సుమారు 21 లక్షల రూపాయలు పింఛన్ల రూపంలో అందచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ శ్రీహరి, బొమ్మిడి ఏడుకొండలు, పీత రాము, మోపిదేవి కృష్ణ, కొక్కిలిగడ్డ ప్రభుదాస్, మోకా వెంకన్న మరియు గ్రామం లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి కార్యకర్తలు తెల్లవారుజాము నుంచే భారీ సంఖ్యలో పాల్గొని పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అని స్పష్టం చేసారు.

## యడ్లపాడు పి హెచ్ సి ని ఆకస్మిక తనిఖీ చేసిన డీ.ఎం.హెచ్.ఓ.



**యడ్లపాడు డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్**

పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బీ.రవి యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్ సి) ఆకస్మికంగా తనిఖీ చేశారు.దిత్వా తుఫాను ప్రభావం నేపథ్యంలో గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రాంతాలకుతరలించే ఏర్పాట్లు చేయాలని సిబ్బందికిసూచనలు ఇచ్చారు.అలాగే పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి,జ్వరాలు, వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అన్ని నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్‌లు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ ( ఈ హెచ్ ఆర్), ఓపి సేవల అమలు గురించి వివరాలు తెలుసుకున్నారు. పీహెచ్ సి పరిధిలో నిర్మాణంలో ఉన్న కొత్త బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ (బీపీ హెచ్ యు) భవనం పనుల పురోగతిని కూడాపరిశీలించారు. ఈ సందర్భంగా డా.రవి మాట్లాడుతూ ఈ నెల 7న నియోజకవర్గ పరిధిలో వినికిడి లోపం ఉన్నవారి వివరాలు సేకరించి వారిని ప్రత్తిపాటి గార్డెన్‌లో జరిగే ప్రత్యేక వైద్య శిబిరానికి తీసుకురావాలని సూచించారు. అలాగే డిసెంబర్ 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో యడ్లపాడు పీహెచ్ సి వైద్యులు డా. పి. భరద్వాజ్, సూపర్వైజర్ వి. రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# అభాగ్యుల జీవనానికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ తోడ్పడుతోంది -ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**అవనిగడ్డ: డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్**

అభాగ్యులకు వారి కుటుంబ జీవనానికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం తోడ్పడుతోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం అవనిగడ్డ లంకమ్మమాన్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విచ్చేసి దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికి పరిమితమైన దివ్యాంగ నిరుపేదలు పసుపులేటి మురళీకృష్ణ, గంగు సీతారామయ్యలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందచేశారు. పింఛన్లు అందుకుంటున్న లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి ఆర్థిక, కుటుంబ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి భరోసా లేక ఇబ్బంది పడుతున్న తమకు కూటమి ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదీ తమ కుటుంబ పోషణకు



సరిపోయేలా రూ.15వేలు చొప్పున పింఛన్ పెంచి అందిస్తుండటం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. తమకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే



బుద్ధప్రసాదుకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ తోట శ్రీనివాసరావు, వార్డ్ సభ్యుడు అడపా వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి చూపు లేకుంటే అన్నీ సమస్యలే : ప్రత్తిపాటి





**▸▸ప్రత్తిపాటి ఫౌండేషన్ ప్రజల ఆరోగ్య రక్షణలో ఎల్లప్పుడూ ముందే ఉంటుంది.**

**▸▸38 వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్**

వృద్ధుల్ని తమ బిడ్డలు, కుటుంబసభ్యులు ప్రేమ, గౌరవంతో చూస్తారనే ప్రభుత్వం వారికి ఠంఛన్ గా ఒకటో తేదీన పింఛన్లు అందిస్తోందని, వయసు పైబడినవారు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, దూరం వెళ్లి వైద్యసేవలు పొందలేరనే ప్రత్తిపాటి ఫౌండేషన్ పలు రకాల వైద్య శిబిరాలు ఉచితంగా నిర్వహిస్తోందని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని 28వ వార్డులో ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త సహకారంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి సోమవారం ప్రారంభించి మాట్లాడారు.

**వినికిడి సంబంధిత సమస్యలున్నవారికి 7న ఉచిత వైద్య శిబిరం**

కంటి చూపు సరిగా లేకుంటే ఎన్నో అవస్థలు పడాలని, ఒకరిపై ఆధారపడే వయసులో ఉన్న వృద్ధులు మరిన్ని సమస్యలు ఎదుర్కొంటారని ప్రత్తిపాటి చెప్పారు. పేదలకు ఉచిత వైద్యసేవలు అందించే సంస్థలకు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయన్న ప్రత్తిపాటి.. శంకర కంటి ఆసుపత్రి వారు పేదలకు అందించే వైద్యసేవల్లో కూటమిప్రభుత్వ సహకారం కూడా ఉందన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన 38వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కంటిసంబంధిత సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుం దన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలపై టీడీపీ శ్రేణులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించా లని, వార్డు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జ్ లు ప్రజల అనారోగ్య సమస్యల్ని గుర్తించి, ఫౌండేషన్ వైద్య శిబిరాలకు వారిని చేర్చాలన్నారు. 7వ తేదీన వినికిడి (చెవిటి, మూగ) సంబంధిత సమస్యలున్న వారికి ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. వైద్య పరీక్షలు చేసిన తర్వాత సమస్య ఉన్నవారికి ఉచితంగా వినికిడి మిషన్లు



కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, షేక్ మస్తాన్ వలి, శంకర్ కంటి ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాసరావు, ఫౌండేషన్ నిర్వాహకులు కంచర్ల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట లో విషాదం కన్నం నాయుడు మృతి

## కుటుంబాన్ని పరామర్శించిన జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ

**చిలకలూరిపేట డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్**

నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఒక ప్రమాదం26వ వార్డు ప్రజలను విషాదంలో ముంచెసింది. కూలి పనుల నిమిత్తం చిలకలూరిపేటకు వలస వచ్చిన కన్నంనాయుడు (38) మంగళవారం రాత్రి ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు.వివరాల్లోకి వెళ్తే కన్నంనాయుడు ఊక లోడుతో వెళ్తున్న ఒక లారీపై ఉన్నారు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తాకడంతో, ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. కన్నంనాయుడు మృతితో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. ఆయనకు భార్య ఆదిలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోయి ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది.

**జనసేన యువ నాయకుల అండ** ఈ విషాద వార్త తెలుసుకున్న నియోజకవర్గ జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ ఇరువురు తక్షణమే కన్నంనాయుడు కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి వారిని ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటామని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.''ఏ విషయమైనా, ఎటువంటి సహాయం కావాలన్నా తనను సంప్రదించవచ్చని,''



మండలనేని చరణ్ తేజ ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# ఎన్టీఆర్ భరోసా వృద్దులకు ఆసరా - మంత్రి డోలా







**టంగుటూరు డిసెంబరు1(లక్ష్యం న్యూస్)**

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం పేదలకు వృద్ధులకు ఎంతో ఆసరాగా ఉంటుందనీ, ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రతినెల 1వ తారీఖున టంచనుగా పింఛనులు పంపిణీ చేయడం జరుగుతుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయులు పేర్కొన్నారు. వృద్ధులకు, అర్హులైన పేదలకు పండుగ రోజైన ఒకటవ తారీఖున టంగుటూరు మండలంలోని శివపురం తదితర గ్రామాలలో మంత్రి వృద్ధులకు పింఛను స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తుందని అన్నారు. దేశంలోనే అతి పెద్ద ప్రత్యక్ష నగదు బదిలీ పథకం ఇదేనని అభిప్రాయపడ్డారు. ఏడాదికి వృద్ధాప్య పింఛనుదారులకు 48 వేల రూపాయలు, డయాలసిస్ రోగులకు ఒకలక్ష 20 వేల రూపాయలు, ఇంకా మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక రోగులు ఒక లక్ష 80 వేల రూపాయల చొప్పున తమ ప్రభుత్వం అందిస్తుందనీ, ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే చెల్లుతుందని పేర్కొన్నారు. పింఛన్ల పెంపుపై మాట తప్పి వృద్ధులను సైతం మోసం చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని మాజీ సీఎం కు చురకలు వేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాజిక పింఛన్ల కోసం ఇప్పటివరకు 17 నెలల కాలంలో 50,773 కోట్లు అందజేసినట్లుగా వివరించారు. ఈ కార్యక్రమాలలో మంత్రి



తోపాటుగా స్థానిక టిడిపి జనసేన బిజెపి నాయకులు స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆఫీసు పరిధిలో “సఖి సురక్ష కార్యక్రమము

**మాచర్ల ఇంచార్జ్ : 01 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**

మాచర్ల మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా ఆఫీసు పరిధిలో “సఖి సురక్ష కార్యక్రమము” ను నిర్వహించడమైనది. పట్టణంలోని డ్వాక్రా సంఘాలకు చెందిన 35 సంవత్సరాలు దాటిన మహిళల కోసం ఉచిత హెల్త్ టెస్టులు నిర్వహించబడుతున్నాయి అదేవిధంగా అర్హులైన మహిళలకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు కూడా జారీ చేయబడుతున్నాయి.పట్టణ మెప్మా సంఘాలకు చెందిన మహిళలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్య పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని గౌరవ మున్సిపల్ కమిషనర్ శ్రీ డి. వేణు బాబు మరియు డాక్టర్ ఆయుష్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాన్ని మహిళల ఆరోగ్య సాధన దిశగా చేపట్టడం విశేషం.



# పేదలకు అండ ఎన్టీఆర్ భరోసా – పిల్లి మాణిక్యరావు

**చీరాల డిసెంబర్ 1 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం పేద ప్రజలకు కొండంత భరోసా ఇస్తుందని ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. సోమవారం చీరాల విజయనగర్ కాలనీ లో అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలనీ పరిధిలో వృద్ధాప్య పింఛనులే కాక వితంతువులకు వికలాంగులకు డప్పు చెప్పు కళాకారులకు నెలకు 13 లక్షల రూపాయలు సంవత్సరానికి ఒక కోటి 56 లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అంతేకాక చేనేతలకు మత్స్యకారులకు రైతులకు మహిళలకు ఎంతో ఆసరాగా ఉండి ఆర్థిక తోడ్పాటును అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక



మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని నిత్యం విమర్శిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి, సిబ్బంది, గ్రామ కమిటీ సభ్యులు తేళ్ళ ప్రసాద్,



రత్నరాజు మాస్టర్, ఉసురుపాటి ముసలయ్య, తేళ్ళ లక్ష్మయ్య, వంశీ చైతన్య, దుడ్డు రవీంద్ర, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీల పరిష్కారం వేగవంతం కావాలి

**గుంటూరు, డిసెంబరు 1(లక్ష్యం న్యూస్)**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో అందిన ఆర్జీల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోగల ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్ పై సమీక్షిస్తూ ప్రతీ శాఖకు అందుతున్న అర్జీల పట్ల స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. మొత్తం స్వీకరించిన అర్జీలు, పరిష్కరించిన అర్జీలు, పరిష్కరించాల్సిన అర్జీలుపై పక్కా సమాచారం ఉండాలని ఆదేశించారు. ఆన్ లైన్ లో వచ్చిన అర్జీలలో ఇంకా చూడాల్సిన అర్జీలు ఎన్ని ఉన్నాయి, ఎందుకు జాప్యం జరిగిందో స్పష్టమైన వివరణ ఇవ్వాలని అన్నారు. కొన్ని సమస్యలు మరల వస్తున్నాయని (రీ ఓపెన్), వాటికి స్పష్టమైన పరిష్కారం చూపకపోవడం వలన అలా జరుగుతున్నాయని భావించాల్సి ఉంటుందని చెప్పారు. మరల వచ్చిన అర్జీలలో పెండింగ్ ఉండటానికి కారణాలు వివరణాత్మకంగా సమర్పించాలని ఆదేశించారు. ప్రతి అర్జీ పై ఆడిట్ పక్కాగా జరగాలని అన్నారు. ఎక్కువ సంఖ్యలో సమస్యల పరిష్కారానికి అందుతున్న అర్జీలు ఆధారంగా శాఖలు వారిగా, మండలాల వారీగా విశ్లేషణ చేస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆయా శాఖలు, మండలాల్లోనే ఎక్కువ సమస్యలు రావడానికి కారణాలు, సంబంధిత శాఖలు, మండలాల పనితీరు విశ్లేషణ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. శాఖల్లో పనితీరు మెరుగు పరచుకుని సమస్యల పరిష్కారంలో ముందంజ వేయాలని పేర్కొన్నారు.పి.జి.ఆర్.ఎస్ లో .... అర్జీలు అందగా వాటిలో కొన్ని ఈ క్రింది విధంగా ఉన్నాయి.

గుంటూరు నగరపాలెంకు చెందిన బి.సౌజన్య డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పోస్టు ఫలితాలు త్వరగా విడుదల చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆర్జీని సమర్పించారు.

గుంటూరు మారుతి నగర్ కు చెందిన కె.రమణయ్య పింఛను మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. పొన్నూరు మండలం చింతలపూడి గ్రామానికి చెందిన మారుపూడి భూషణ చౌదరి తనకు రహదారులు భవనాల శాఖ నుండి రావలసిన నష్టపరిహారాన్ని ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు. ప్రత్తిపాడు మండలం పెద గొట్టిపాడుకు చెందిన ఎన్.రాజేష్ వినతి పత్రం సమర్పిస్తూ వర్షాలు కురిసే సమయంలోమురుగు కాలువలలో నీరు ఇళ్లలోకి వస్తుందని, దీనికి తగిన పరిష్కారం ఇప్పుడే చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిరంగిపురం మండలం గరుడాచల పాలెంకు చెందిన గాజుల శ్రీనివాస రావు వినతి పత్రం సమర్పిస్తూ పెండ్లి సర్టిఫికెట్ ఇప్పించాల్సిందిగా కోరారు. తాడికొండ మండలం లామ్ కు చెందిన షేక్ సలీం మండల సర్వేయర్ జారీ చేసిన ధృవీకరణ పత్రం ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతూ ఆర్జీని సమర్పించారు.

గుంటూరు నగరంపాలెంకు చెందిన జీ.జఅగన్నాథ రావు తన భూమిని కొంత ఆక్రమణలు చేశారని, దానిని తొలగించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రం కొనసాగింపులో మంత్రి మండిపల్లి విశేష కృషి
## మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న తెదేప నాయకులు

**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 1 (లక్ష్యం న్యూస్)**

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కొనసాగింపులో రవాణా మరియు క్రీడా యువజన శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విశేషంగా కృషి చేశారని ఆంధ్రప్రదేశ్ అటవీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్ర గొల్ల రెడ్డయ్య డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు సోమవారం నాడు లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలో మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కొనసాగింపులో మంత్రివర్యులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి విశేషంగా కృషి చేశారని అందుకు ఫలితమే నేడు రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగుతుందని అన్నమయ్య జిల్లా కేంద్రం రాజంపేటకు మార్చబడుతుందని కొందరు పనిగట్టుకుని ప్రచారం చేశారని రాజంపేట జిల్లా కేంద్రంగా మార్చితే దాదాపు రాజంపేటకు 60 ,70 కిలోమీటర్లు రెండు ఘాట్ కొండలలో ప్రయాణించాల్సిన వస్తుందని రాయచోటి ప్రాంత ప్రజల్లో భయాందోళనలు నెలకొన్న నేపథ్యంలో రాయచోటి ప్రాంత ప్రజలకు జిల్లా కేంద్రంగా రాయచోటి కొనసాగుతుందని మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు అభయమిచ్చారని భౌగోళికంగా రాయచోటి జిల్లా కేంద్రంగా ఉండడానికి అన్ని అర్హతలు ఉన్నాయని మంత్రివర్యులు ఆనాడే కరాకండిగా చెప్పారని ఎటువంటి పరిస్థితుల్లో రాయచోటి జిల్లా కేంద్రంగా మార్చబడదని మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి తెలిసి చెప్పారని గుర్తు చేశారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎంబి షఫీ నాయక్, మాజీ మండల అధ్యక్షులు తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డి, అన్నమయ్య జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు భాస్కర్, తెలుగుదేశం పార్టీ నాయకులు చీరల సుధాకర్ యాదవ్, లక్కిరడ్డిపల్లి మండల మైనార్టీ నాయకులు ఆరిపుల్లా, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, జై చంద్రారెడ్డి (జే కే),సాదుల్ల,షరీఫ్.

## పెన్షన్ పంపిణీలు దేశంలోనే AP ఫస్ట్



పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు

పెన్షన్ పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా ఉందని ఆంధ్ర ప్రదేశ్ అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రోళ్ల రెడ్డయ్య మరియు మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి రాంప్రసాదరెడ్డి, ఆదేశాలతో ఎన్టీఆర్ సామజిక పెన్షల్ల కార్యక్రమంలోభాగంగా రాష్ట్ర అటవీశాఖ కోర్పరేషన్ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డెయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీ నాయక్ మాజీ డిసిసిబి డైరెక్టర్ హొలీ సుబ్బారెడ్డి కార్యక్రమంలోభాగంగాలసి పెన్షల్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈసందర్భముగా వారు మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం సామజిక పెన్షన్లు,వృద్ధాప్య అంగవైకల్య, డయాలసెస్, రోగులకు అందిస్తున్న డబ్బులు దేశంలోనే మన కూటమి ప్రభుత్వం ప్రథమ స్థానంలో ఉందని అన్నారు ఇంత పెన్షన్ ఇచ్చే రాష్ట్రం ఏదిలేదన్నారు వయో వృద్దులు అంగవైకల్యం కలవారు వికలాంగులు, డయాలసెస్ రోగులు ఏటువంటి, ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం ఈమంచి నిర్ణయం తీసులోన్నదని అన్నారు ఈ కార్యక్రమంలోలక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ మండల అధ్యక్షులు ఉమాపతి రెడ్డి అన్నమయ్య జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు భాస్కర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు చీరల సుధాకర్ యాదవ్,లక్కిరెడ్డిపల్లి మండలం మైనార్టీ నాయకులు ఆరిపుల్లా , తెలుగుదేశం పార్టీ నాయకులు సాదుల్ల ,గంగాధర్ , ముక్తార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై చైతన్య గళం:
## ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల లో అవగాహన..




**బాపట్ల రూరల్ డిసెంబర్ 1( లక్ష్యం న్యూస్):**

డాక్టర్ ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల, బాపట్లలో ఎయిడ్స్ అవగాహనా దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్‌పై సామాజిక చైతన్యం పెంపొందించే ఉద్దేశంతో ఎయిడ్స్ అవగాహన ర్యాలీను ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు నిర్వహించారు. కళాశాల పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు ఎయిడ్స్ నిరోధం %–% జీవన రక్షణ వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. సర్దార్ బేగ్ నాయకత్వం వహించారు. ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ చర్యలు, మరియు సమాజంలో అవగాహన ఎంత ముఖ్యమో ఆయన వివరించారు.కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్. వినోద అసోసియేట్ ప్రొఫెసర్ మరియుఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇ. గౌతమి అసిస్టెంట్ ప్రొఫెసర్విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశాలు అందించారు. ఎయిడ్స్ ఒక ప్రమాదకర రోగం అయినప్పటికీ, అవగాహన, జాగ్రత్తలతో పూర్తిగా నియంత్రించగలిగినదే అని వారు పేర్కొన్నారు.అలాగే కుమారి ఎం.డి. భావన, డాక్టర్ వై. దిలీప్‌సేన్ మరియు అధ్యాపకులు ర్యాలీలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు ప్రజలకు అవగాహన ర్యాలీ ద్వారా ఆరోగ్య చైతన్యం పెంపొందించారు.ర్యాలీ ద్వారా సమాజంలో రోగం కన్న అవగాహన అవగాహన లోపమే ప్రమాదకరం అన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లగలిగామని నిర్వాహకులు తెలిపారు.

## కూటమి ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమే ముఖ్యం
### లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్



సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా మండల ఇంచార్జ్ యనమల మదనమోహన్

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

కూటమి ప్రభుత్వానికి ప్రజాసంక్షేమ ముఖ్యమని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదనమోహన్ తెలిపారు. సోమవారం నాడు పందిళ్ళపల్లి గ్రామం మరియు కస్పాలలో రాష్ట్ర రవాణా,యువజన & క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచన మేరకు స్థానిక సచివాలయ సిబ్బందితో కలిసి ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ శంకరపు జయరాం, యాగంటి పాపయ్య,మూగి వెంకటరమణ, ఖాజావలి, అమ్మానుల్లా, తమ్మిశెట్టి వెంకటరమణ , n. సుబ్బారెడ్డి,వి రమణారెడ్డి, జై చంద్ర,బుడ్డ వెంకటరమణ, డీలర్ రామానుజల రెడ్డి,FA లు శ్రీను,ఆనంద్,మండల రామాంజనేయులు, సిద్ధక వెంకట్రాంరెడ్డి, కావాలి ఆంజనేయులు,జనార్దన్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, యోగాంజనేయులు, ఐటీడీపీ అధ్యక్షుడు రౌతు శివ శంకర్,టీచర్ రామచంద్ర, పెద్దిరెడ్డియ్య యాదవ్, మల్లీ, చింతకుంటపల్లి బాబు మండల మహిళా అధ్యక్షురాలు ఆదిమూలం పూజ, మంద సహదేవ టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సింగిల్ డెస్క్ విధానం క్రింద
## పరిశ్రమల అనుమతుల త్వరితగతిన జారీ చేయాలి

**ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమాలకు అధికారులు కృషి చేయాలి.**
**...జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరోరాయచోటి, డిసెంబర్ 01 :

సింగిల్ డెస్క్ విధానం క్రింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లో ని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పరిశ్రమలు %ం% ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ %ం% ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ, %ణ×జూజ%) కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సింగిల్ డెస్క్ విధానం క్రింద గడచిన త్రైమాసికంలో అందిన దరఖాస్తుల పరిష్కారం, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి వివిధ రాయితీల మంజూరు అంశాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గడచిన 45 రోజుల కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు, రెన్యువల్ ను కోరుతూ మొత్తం పరిశ్రమల స్థాపనకు 987 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో వాటిలో 961 పరిశ్రమలకు అనుమతులు మంజూరు అయ్యాయని, మిగిలిన 26 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులపై నిర్దిష్ట గడువు లోపల తగిన పరిష్కారం ఇవ్వాలని, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని పర్యావరణ పరిరక్షణ, ఫాక్టరీల శాఖ, లీగల్ మెట్రోలజీ శాఖ అధికారులను, బ్యాంకు అధికారులకు ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి పెట్టుబడి రాయితీ,



ఉత్పాదక మరియు సేవా రంగాల్లోని 27 యూనిట్లకు రూ.57.88 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను కమిటీ ఆమోదం తెలిపింది. %పీఎం-ఈ% మరియు %లావీ% విశ్వకర్మ పెండింగ్ దరఖాస్తులను సంబంధిత బ్యాంకులు త్వరితగతిన మంజూరు చేసే విధంగా చూడాలని ఆదేశించారు.చిన్న తరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమల ఏర్పాటు చేసుకునేందుకు అవగాహన వర్క్ షాప్ లను గుర్రంకొండ, వాయల్పాడు, మదనపల్లి ప్రాంతాలలో నిర్వహించడం జరిగిందని ముఖ్యంగా మహిళలకు టైలరింగ్ తదితర విషయాలలో అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కె. కృష్ణ కిశోర్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు.ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మైన్స్, టూరిజం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల పై దృష్టి పెట్టాలని తెలియజేయడం జరిగిందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ అవగాహన కార్యక్రమాలకు నివేదికలు తయారు చేసుకొని పూర్తి స్థాయిలో లక్ష్యాలను చేరుకునే విధంగా చూడాలని అధికారులను సూచించారు. సమావేశంలో నూతన పారిశ్రామిక విధానాల అమలు విధివిధానాలను వివరించిన జనరల్ మేనేజర్, పరిశ్రమల స్థాపనకు సహకరించవలసిందిగా అన్ని పరిశ్రమల ప్రతినిధులను కోరారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కె. కృష్ణ కిశోర్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు, రాయచోటి మున్సిపల్ కమిషనర్ రవి, జెడ్ ఎం ఏపీఐఐసీ,జిల్లా రవాణా శాఖ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, డయా ఇండస్ట్రియల్ అసోసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్ ఇతర పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి వల్లూరమ్మ తల్లి దీవెనలు - మంత్రి డోలా



**టంగుటూరు డిసెంబర్ 1 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వల్లూరమ్మ తల్లి చల్లని దీవెనలు ఎల్లప్పుడూ తోడుండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాలాంజనేయ స్వామి అభిలషించారు. సోమవారం టంగుటూరు మండలం వల్లూరు గ్రామం లోని వల్లూరమ్మ తల్లి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆలయ అభివృద్ధికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని సూచించారు. ఇంకా మాట్లాడుతూ భక్తుల కోర్కెలు తీర్చే మహిమగల తల్లి, అంతేకాక కొన్ని వందల సంవత్సరాలుగా పూజలు అందుకుంటూ ప్రజలను, పశుసంపదను, వ్యాధిబాధల నుండి, దుష్ట శక్తుల నుండి, కాపాడే చల్లని తల్లిగా వల్లూరమ్మ తల్లి విరాజిల్లుతుందని ప్రస్తుతించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మ్యారిటం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్నులకు బాసట ఎన్టీఆర్ భరోసా పింఛన్లు..! -ఎమ్మెల్యే జూలకంటి

**కారంపూడి: డిసెంబర్ 1 (లక్ష్యం న్యూస్)**

ఆపన్నులకు బాసట ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ బీసీ కాలనీలో సామాజిక పింఛన్లు అందజేసి, ఆయన మాట్లాడారు. నవమోసాల జగన్ రెడ్డి అన్ని వర్గాల వారిని నిలువునా మోసం చేశారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆనాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి సామాజిక పింఛన్లను ఏకంగా వెయ్యి రూపాయలకు పెంచి రూ.4 వేలు అందించడంతో పాటు దివ్యాంగులకు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి పింఛన్లను మూడు రెట్లు అధికం చేసి అందిస్తూ వారిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన పేర్కొన్నారు.

**నూతన సీసీ రోడ్డు ప్రారంభం..!**

స్థానిక ఎన్టీఆర్ బీసీ కాలనీలో రూ.30 లక్షలతో నిర్వహించిన నూతన సిసి రోడ్డును ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. రెండు దశాబ్దాలుగా వైసీపీ మాచర్ల నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసి, దోచుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేస్తుందని స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో కారంపూడి మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# మీకోసం కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యత

మీకోసం కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యత

– జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్.,లి

**మచిలీపట్నం డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్**

ప్రజల సమస్యలను స్పష్టంగా తెలుసుకొని వాటిని చట్టపరిధిలో పరిష్కరించి న్యాయం అందించడానికి కృష్ణా జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ వి .విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్., అన్నారు. మీకోసం కార్యక్రమానికి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఎస్పీ గారు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ వి.వి. నాయుడు గారు ప్రజల వద్ద నుండి ఫిర్యాదుల స్వీకరించారు.



**మీకోసం కార్యక్రమానికి 35 ఫిర్యాదులు రాగా అందులో** అవనిగడ్డ నుండి సుందర్ అనే వ్యక్తి వచ్చి తాను కుటుంబ అవసర నిమిత్తం తన దగ్గర బంధువు వద్ద కొంత సొమ్ము అప్పుగా తీసుకున్నానని వడ్డీ కడుతున్నప్పటికీ, ఇంటి పైకి బలవంతంగా వచ్చి చెక్కులపై సంతకాలు చేయించుకొని దుర్భాషలాడుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు. పెనమలూరు నుండి సీత అనే వివాహిత వచ్చి తనకు వివాహం జరిగి మూడు సంవత్సరాలు కాగా పెళ్లైన నాటి నుండే అదనపు కట్నం కోసం భర్త అత్తింటివారు వేధిస్తున్నారని, అంతేకాక పలుమార్లు చిత్రహింసలకు గురిచేసి హింసిస్తున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు. బంటుమిల్లి నుండి సాకేత్ అనే యువకుడు వచ్చి తాను పీజీ పూర్తి చేసి ఖాళీగా ఉండగా తన స్నేహితుడు ఒకరు 2 లక్షలు కడితే మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి సంవత్సరం క్రితం డబ్బు కట్టించుకున్నాడని, ఉద్యోగం గూర్చి అడిగితే ఎటువంటి సమాధానం లేకపోగా బెదిరింపులకు పాల్పడుతున్నాడని న్యాయం చేయమని ఫిర్యాదు.

# అన్ని ప్రాంతాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!

## - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**కారంపూడి డిసెంబర్ 1 (లక్ష్యం న్యూస్)**

అన్ని ప్రాంతాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో దశాబ్దాల కాలంలో మరుగున పడిన ఎస్ పేట రోడ్డుకు మోక్షం కల్పిస్తూ రూ 70 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. అనంతరం జడ్పీ హైస్కూల్ నందు రూ. 56.79 నిధులతో నూతనంగా నిర్మించిన ఆరు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాచర్ల నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి.., దశాబ్దాలుగా నోచుకోని పలు అభివృద్ధి పనులను పట్టాలెక్కిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ విద్యకు పూర్వవైభవం తీసుకొచ్చేలా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని వివరించారు. విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చనని ఇదే ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన పావని చంద్రిక నిదర్శనం అన్నారు. ఈ



కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల కోసం తెలుగుదేశం పార్టీని బలోపేతంచేయాలి

## రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అండ్లూరి నాగమణి రెడ్డి

**లక్ష్యం న్యూస్ పేపర్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

రానున్న స్థానిక సంస్థల కోసం తెలుగుదేశం పార్టీని పూర్తిస్థాయిలో పటిష్టం చేయాలని రాజంపేట ప్రధాన కార్యదర్శి అట్టురి నాగమణి రెడ్డి మరియు లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సూచన మేరకు రాజంపేట ప్రధాన కార్యదర్శి అండ్లూరి నాగమణి రెడ్డి మరియు యనుమల మదనమోహన్ లు పార్టీ నాయకులు, కన్వీనర్లు, కో కన్వీనర్లతో కలిసి 16,18,27,28,32 పోలింగ్ బూతుల ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేస్తున్న అభివృద్ధి పనులను మరియు ఇంకా



బూత్ కమిటీ నివేదికను సమర్పిస్తున్న తెదేప నాయకులు

చేయబోయే అభివృద్ధిని ప్రజలకు వివరించారు. యనుముల మదన్ మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర రవాణా,యువజన%ఉ% క్రీడ శాఖ మంత్రివర్యులు శ్రీమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైనటువంటి మౌలిక వసతులను ఏర్పాటు చేశారని ఎన్నికల హామీల్లో ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలు కాక మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కావున మనందరం తెలుగుదేశం పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, క్లస్టర్ కన్వీనర్ శంకరపు జయరాం, క్లస్టర్ కో కన్వీనర్ బోనాల ధనుంజయ,%శీ% దేవానంద రెడ్డి, సిద్దక వెంకట్రాంరెడ్డి, కావలి ఆంజనేయులు, ఆదిమూలం రామచంద్ర, మంద సహదేవ, లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, ఆదిశేషు, ఆర్కే హేమంత్, శివశంకర్, యూనిట్ కన్వీనర్లు, కో కన్వీనర్లు,బూత్ కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**మాచర్ల ఇంచార్జ్ : 01 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**

ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు మాచర్ల నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సూచనల మేరకు ఇ రోజు అనగా 01-12-2025 సోమవారం నాడు జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో నెహ్రూ నగర్ సచివాలయ సిబ్బందితో పాటు 1 వార్డు కౌన్సిలర్ గట్ల అరుణకుమారి కోటిరెడ్డి చేతుల మీదగా నూతనంగా శాంక్షన్ అయిన పెన్షన. మట్ట ఈశ్వరమ్మ కి పెన్షన్ 4000/-అందించడం జరిగినది.

# కల్లుగీత కార్మికుల భవిష్యత్తుకు భద్రత కల్పించండి



**గుంటూరు డిసెంబర్ 1 (లక్ష్యం న్యూస్).**

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ సోమవారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగింది. రాష్ట్ర నలుమూలల నుండి గీత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంఘం అధ్యక్షులు చెన్నుబోయిన వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ తో పాటు బీసీ సంఘ నేత లు హాజరయ్యారు. కల్లుగీత వృత్తికి నేడు ఆదరణ కరువైందని ,ప్రస్తుత పరిస్థితుల్లో వృత్తి అంతరించిపోయే ప్రమాదం వచ్చిందని కార్మిక సంఘం నేతలు ఆపోయారు. వృత్తి కార్మికుల ఉపాధికి ,సామాజిక భద్రతకు సంక్షేమానికి కుటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. బీసీ ఆదరణ త్రీ పథకం కింద గీత కార్మికులకు అవసరమైన వృత్తి పరికరాలు, అమ్మక దుకాణాలు ఏర్పాటు చేసుకునే సౌలభ్యం కల్పించాలన్నారు. ఆ దిశగా సంఘం పోరాడుతుందని చెల్లుబోయిన వేణు గోపాల్ ప్రకటించారు .ఎమ్మెల్యేనసీర్ అహ్మద్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి సంక్షేమానికి తన వంతు కృషి సాగిస్తానని ప్రకటించారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**– సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు**




మండల తాసిల్దార్ వినతి పత్రం సమర్పిస్తున్న సిపిఐ నాయకులు సిద్దిగల శ్రీనివాసులు

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, సోమవారం లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ క్రాంతి కుమార్ కు వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి మండల పరిధిలో ఉన్న వివిధ ప్రభుత్వ భూములు (పోరంబోకు, చెరువు కట్టలు, శివారు భూములు, రహదారి పక్క భూములు కొన్ని అక్రమంగా కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని . ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజా ప్రయోజనాలను రక్షించడం అత్యవసర అవసరం అనిఅక్రమ నిర్మాణాలు, సాగు ప్రయత్నాలు లేదా కబ్జా చర్యలు నివారించేందుకు సంబంధిత ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలకు, ఆక్రమణలకు పాల్పడినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రజల్లో అవగాహన పెరిగి, భవిష్యత్తులో అక్రమాలు నివారించవచ్చు.కావున మండల పరిధిలోని ముఖ్యమైన ప్రభుత్వ భూములన్నింటిపై తక్షణమే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి అవసరమైతే సంబంధిత రికార్డుల పునర్మూల్యాంకనం చేసి, భూమి సరిహద్దులు కూడా స్పష్టంగా గుర్తించి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము ఓబులేసు, తోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మాజీ మంత్రికి పరామర్శ




**టంగుటూరు డిసెంబర్ 1(లక్ష్యం న్యూస్)**

గుండెకు శస్త్ర చికిత్స చేయించుకొని పూర్తిగా కోలుకొని సోమవారం సింగరాయకొండ క్యాంపు కార్యాలయానికి వచ్చిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ను, టంగుటూరి కి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు కలిసి పరామర్శించారు.ఆదిమూలపు సురేష్ ని కలిసిన వారిలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, పేరూరి కమలాకర్, శ్రీపతి విజయ్, రావినూతల మనోహర్ ,రాజు, షేక్ యాసిన్, దేశి రెడ్డి, శిఖ రోషన్, కార్తీక్, సుబ్బు, పందితి అశోక్, తదితరులు ఉన్నారు.

# సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయండి

**చీరాల డిసెంబర్ 1 (లక్ష్యం న్యూస్)**



జనవాసాల మధ్యలో సెల్ టవర్ నిర్మాణం చేయడం ద్వారా పరిసర ప్రాంత ప్రజలు రేడియేషన్ ప్రభావానికి లోనై దీర్ఘకాలిక రోగాల బారిన పడే అవకాశం ఉందని తక్షణమే సదరు సెల్ టవర్ నిర్మాణం నిలుపుదల చేయాలంటూ చీరాల మునిసిపాలిటీ 17వ వార్డు ప్రజలు, వార్డు కౌన్సిలర్ కలసి చీరాల మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ మాట్లాడుతూ నివాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణంతో బాలల మీద రేడియేషన్ ప్రభావంతో, రేడియో ధార్మిక కణాలు వలన బాలలలో మెదడు దెబ్బతిని వారి జ్ఞాపకశక్తి రాను రాను క్షీణించి పోతుందనీ, అదే కొనసాగితే రేడియేషన్ ప్రభావానికి మెదడులో కణితులు ఏర్పడి క్యాన్సర్ లాంటి దీర్ఘకాలికలో రోగాలు వచ్చే అవకాశం లేకపోలేదనిశాస్త్రజ్ఞుల నివేదికలు తెలుపుతున్నాయని అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజల యోగక్షేమాలు ఆయురారోగ్యాలను ముఖ్యంగా భావి భారత పౌరులైన బాలల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సదరు సెల్ టవర్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తో పాటుగా అధిక సంఖ్యలో మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రోగులకు రొట్టెలు పంపిణీ




తెనాలి ,డిసెంబరు 1 (లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో ) ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక చెంచుపేటలో 350 మంది రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలని, అప్పుడే ఆరోగ్యవంతులుగా ఉంటారని, అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు భానుమతి మాట్లాడుతూ వ్యాధిని కంట్రోల్ చేయగలిగిన శక్తివంతమైన మందులు ఉన్నాయని, డాక్టరు సలహాలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైద్యులు హెచ్ఐవి పేషెంట్లు పాల్గొన్నారు.

# ఆరోగ్యాంధ్రనే కూటమి లక్ష్యం..!

**– రూ.36 లక్షల నిధులతో పీహెచ్సీ భవనానికి భూమి పూజ ..!**

**కారంపూడి : డిసెంబరు1 లక్ష్యం న్యూస్**



ఆరోగ్యాంధ్రనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని పెద్దకొదమగండ్ల గ్రామంలో రూ 36 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సోమవారం ఎమ్మెల్యే జూలకంటి భూమిపూజ చేసే, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపేట వేస్తూ అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేసి చోద్యం చూశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి భారతీయ జనతా పార్టీలో చేరికలు

**– వైయస్సార్సీపి పార్టీ వీడి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శశి కుమార్ సమక్షంలో యువ నాయకుడు కోట చంద్ర చేరిక**



చిలకలూరిపేట డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్

నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ దినదినాభివృద్ధి చెందుతూ ప్రతి రాష్ట్రంలో ప్రజలను ఆకర్షితులను చేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు తీసుకెళుతున్న భారతీయ జనతా పార్టీకి ఆకర్షితులై పల్నాడు జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు మల్లెల శివ నాగేశ్వరావు సారథ్యంలో యువ నాయకుడు కోట చంద్ర, ప్రముఖ న్యాయవాది బైరా హనుమంతరావు పలువురు పల్నాడు జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు యేలూరి శశి కుమార్ వీరిని భారతీయ జనతా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.జిల్లా అధ్యక్షులు శశి కుమార్ మాట్లాడుతూపల్నాడు జిల్లాలో భారతీయ జనతా పార్టీ చిలకలూరిపేట వైపు చూస్తూ ఉంది కారణం మల్లెల శివ నాగేశ్వరావు సారథ్యంలో భారతీయ జనతా పార్టీ,పార్టీ కార్యక్రమాలు చేపట్టడంలో పలనాడు జిల్లాలోనే ముందంజలో ఉందని తెలియజేశారు.పార్టీలో క్రియాశీలకంగా పని చేసేవారు ఎవరైనా భారతీయ జనతా పార్టీలోకి రావచ్చని అలాగే వచ్చిన వారు పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలని తెలియజేశారు.భారతీయ జనతా పార్టీ, పార్టీలో పనిచేసే ఎవరికి ఏ సమస్య వచ్చినా పార్టీ అండగా ఉంటుందని, మేము కూడా మీకోసం అండగా నిలబడతామని తెలియజేశారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

# వృద్ధుల పండుగ రోజు - ఎమ్మెల్యే కొండయ్య




చీరాల డిసెంబర్ 1 (లక్ష్యం న్యూస్) పేదలకు వృద్ధులకు పండుగ రోజైన 1వ తారీకు పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిందని చీరాల ఎమ్మెల్యే ఎం. ఎం. కొండయ్య అన్నారు.పింఛన్ అందుకుంటున్న ప్రతి వృద్ధునిలోనూ, ప్రతి వికలాంగుని లోనూ, ఎంతో సంతృప్తి భావం వ్యక్తం అవుతుందననీ, వారి కళ్ళల్లో కనిపిస్తున్న ఆనందం తనకు ఎంతో సంతృప్తి నిస్తుందని ఇటువంటి బృహత్తర కార్యక్రమం చేపట్టిన కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రతి లబ్ధిదారుని దీవెనలు ఎప్పుడూ వెన్నంటే ఉంటాయన్న ఆశాభావాన్ని చీరాల ఎమ్మెల్యే కొండయ్య వ్యక్తం చేశారు.సోమవారం చీరాల నియోజకవర్గ పరిధిలోని రామన్నపేట, సాయి కాలనీ, పట్టణ పరిధిలోని 5వ వార్డు నందు, పింఛన్ల పంపిణీ కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అధిక మొత్తంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్రం మన రాష్ట్రమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు దక్కుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమాలలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, కూటమి నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నూర్ బాషా సంఘీయాలు పాలాభిషేకం






నందిగామ డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్

నందిగామ పట్టణంనూర్ భాషా కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ కేబినెట్ హోదా ఇచ్చినందుకు నందిగామ సంక్షేమ సంఘం తరపున పట్టణ అధ్యక్షుడు ఆలీబాబు అధ్యర్యంలో సిఎంచంద్రబాబు, డి సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ మంత్రి లోకేష్బాబు ల కు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు షేక్ కాజా, ప్రధాన కార్యదర్శి ఖాసీం, ఎన్టీఆర్ జిల్లా నూర్ బాషా కోపరేటివ్ డైరెక్టర్ బాలాజీ ( ఆరిఫ్ ), పెద్దపిరు బాబు లు ప్రత్యేకఆహ్వానితులు గా ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గా దాదా హుస్సేన్, షాబాన్ పాషా లు వహించారు

# ఆభరణాల చోరీముఠా అరెస్ట్

**గుంటూరు డిసెంబర్ 1 (లక్ష్యం న్యూస్)**



.ఇళ్లల్లో దొంగతనాలు చేసే ఇరువురి పాత నేరస్తులను లాలాపేట పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుండి 227 గ్రాముల బంగారు ఆభరణాలు ,152 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు .ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అరెస్టు వివరాలను ఎస్పీ జిందాల్ వెల్లడించారు.సంపత్ నగర్ లోని అవ్వారి వెంకట అప్పయ్య అనే వ్యక్తి ,ఇంటికి తాళం వేసుకొని తిరపతి దర్శనానికి వెళ్లి తిరిగి వచ్చాడన్నారు .ఈ లోపులో ఇంట్లోని బీరువాలో ఉన్న 150 రెండు గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తించి ,లాలాపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడన్నారు. ఫిర్యాదు ప్రకారం విచారణ ప్రారంభించిన పోలీసులు గోరంట్లకుకు చెందిన చిల్లర సురేష్ ,విజయవాడకు చెందిన నాగ వీరభద్రరావు లను అరెస్టు చేసి బంగారు ఆభరణాలను, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఆభరణాలను విక్రయించే శివనాగరాజ కాలనీకి చెందిన నాగరాజు అనే వ్యక్తిని కూడా అరెస్టు చేశామని ఎస్పీ జిందాల్ వివరించారు.ప్రథమ ముద్దాయి సురేష్ పై 78 కేసులు ఉన్నట్లు ఆయన వెల్లడించారు.ల

# ఎయిడ్స్ నివారణ పై అవగాహన పెంచుకోవాలి..

## డి హెచ్ఎంఓ డాక్టర్ విజయమ్మ..






**బాపట్ల రూరల్ డిసెంబర్ 1 ( లక్ష్యం న్యూస్):** డిసెంబర్ ఒకటి అంతర్జాతీయ ఎయిడ్స్ దినం పురస్కరించుకుని సోమవారం బాపట్లలో జరిగిన కార్యక్రమంలో బాపట్ల జిల్లాలో హహెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన కొరకు మరియు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వారికి పోషకాహారం అందించడంలో ఆగస్టు 12 నుండి నవంబర్ 30 వరకు జరిగిన ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన నియంత్రణ అవగాహన కార్యక్రమాలను జిల్లాలో క్షేత్రస్థాయి వరకు అన్ని వర్గాలకు ప్రజలకు చేరువే విధంగా సుమారు 25వేల మందికి విద్యార్థులకు ప్రభుత్వ సంస్థ ప్రతినిధులకు రెవెన్యూ కు పోలీసుకు ఇంటింటికి కరపత్రాలు దగ్గర సమావేశాల ద్వారా అత్యధిక కార్యక్రమాలు సుమా రుగా 100 రోజుల్లో 150 కార్యక్రమాలు నిర్వహించినందుకు విశేష కృషిచేసిన మేదరమెట్ల హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ కు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె విజయ, బాపట్ల జిల్లా లెప్రసీ టి బి మరియు ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డాక్టర్ వి సోమల నాయక్ ఉత్తమ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ కు గా ప్రశంసా పత్రం మెమొంటోతో సత్కరించారు.

# రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యం

**-పింఛన్లు పంపిణీ చేసిన మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు**

**విజయపురిసౌత్: 01 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్)**



సీఎం చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం సాధ్యమని స్థానిక మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు అన్నారు.సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు.అనంతరం అప్పలరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు రూ.4000 లకు పింఛన్లను పెంచి పేదల పెన్నిధిగా నిలిచారని కొనియాడారు.అలాగే వికలాంగులకు పింఛన్ రూ.6000 అందించడం గొప్ప విషయం అన్నారు.కూటమి ప్రభుత్వం లో అన్ని వర్గాలు సంతోషం గా ఉన్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శివ,భూలోక,మైలపల్లి దేవుడు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిమడుగు తరలివెళ్లిన ఆంజనేయ స్వామి భక్తులు

**విజయపురిసౌత్ : 01 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్)**



విజయపురిసౌత్ లోని ఆంజనేయ స్వామి మాల ధరించిన 45 మంది భక్తులు సోమవారం మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవస్థానానికి తరలివెళ్లారు.ముందుగా డౌన్ మార్కెట్ లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆంజనేయ స్వామి మాల ధరించి 41 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాల విరమణ కోసం ప్రత్యేక వాహనాలలో మద్దిమడుగు ఆంజనేయస్వామి వారి దేవస్థానానికి తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తులు గురుస్వామి పి.తాతారావు,మేరుగ కోరలయ్య,చేపల భూలోక,కోడా అప్పలరాజు,గరికెన మెస్సేను,సోరడా రాజేష్,సీహెచ్ తాతారావు,ఆనంద్,కారే మునలయ్య, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం క్షేత్రం లో ఆన్‌లైన్ టికెట్ల భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

విశాఖపట్నం, డిసెంబర్ 01.(లక్ష్యం న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాలు మరియు గౌరవనీయులైన కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి సూచనలను అనుసరించి శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానమునందు భక్తుల సౌకర్యార్థం దేవస్థానం నందు పలు గదులు, దర్శనములు, అభిషేక పూజలు, ఇతర సేవలు, భక్తులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఆన్‌లైన్ ద్వారా వివిధ సేవలు, దర్శనములు, టికెట్లు మరియు ప్రసాదములు బుక్ చేసుకునే భక్తులను ఆలయానికి వచ్చేవారిలో ఎక్కువ సమయం వేచి ఉండకుండా, ప్రత్యేక క్యూ మార్గం ద్వారా దర్శనం చేసుకొనుటకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాట్ల కొరకు సోమవారం ఆలయ కార్య నిర్వహణ అధికారిణి ఎన్. సుజాత , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ, సహాయ కార్యనిర్వాహణాధికారి తిరుమలేశ్వరావు, ఏ.ఇ రవి రాజు బృందము ఆన్‌లైన్‌లో స్వామివారి దర్శనం నకు టికెట్ తీసుకునే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాట్లను పరిశీలించారు. ఆన్‌లైన్ టికెట్ కలిగిన భక్తులకు వేగవంతమైన దర్శనం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఈ.వో అధికారులకు సూచించారు.

భక్తులు ఈ సేవలను %www.aptemples.ap.gov.in% అను వెబ్ సైట్ ద్వారా, మన మిత్ర' వాట్సాప్ నెంబర్ 9552300009 ద్వారా బుక్ చేసుకోవచ్చు అని తెలిపారు.

శ్రీ నృసింహ దీక్షలు ప్రారంభం

శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం, సింహచలం ప్రతి సంవత్సరము జరుగు శ్రీ నృసింహ దీక్షలు" దేవస్థానం ఆధ్వర్యములో దీక్షలు ప్రారంభమగును మాలధారణ మరియు మాల విరమణ, మొదలగు తేదీలు, ప్రతి సంవత్సరము వలె దేవాలయ స్థానాచార్యులు వారు వైదిక సిబ్బంది వారు సూచించిన విధముగా "శ్రీ నృసింహ దీక్షలు తేది.03.12.2025 నుండి తేది. 12.01.2026 వరకు, మండల దీక్షలుగా నిర్ణయించడమైనది. శ్రీస్వామి వారి నృసింహ దీక్షలను స్వీకరించుటకు మరియు విరమణ చేయుటకు దేవాలయ సంప్రదాయం ప్రకారం తేదిలను నిర్ణయించుట జరిగినదని తెలియజేయడమైనది. పై తేదిలలో దీక్షలు స్వీకరించు భక్తులకు దేవస్థానం నుండి శ్రీ స్వామి వారి తులసి పూసల మాల మరియు శ్రీ స్వామి వారి ప్రతిమ ఉచితముగా ఇవ్వబడునని తెలియజేయడమైనది.

కావున భక్తులు నృసింహ దీక్షలను స్వీకరించి శ్రీ స్వామి వారి



సేవలో బాగస్వాములై తరించవలసినదిగా కోరడమైనది.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ



తెనాలి, డిసెంబరు 1, (లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో )రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండుగలా జరిగిందని, జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటూరు కృష్ణమోహన్ అన్నారు. మండల పరిధిలోని కొలకలూరు గ్రామంలో సోమవారం కూటమి నాయకుల పర్యవేక్షణతో పండుగ వాతావరణంతో కోలాహలంగా జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పెన్షన్ల కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రతినెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పేదవారికి భరోసానిస్తూ కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని పథకాలతో పేదలకు అండగా నిలుస్తుందని, అన్నారు. ఇంతే కాకుండా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు గ్రామంలో రైతులు వద్ద నుండి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని గ్రామంలోని కూటమి నాయకులు పాల్గొని రైతులు ఏమాత్రం అధైర్య పడవద్దని, ప్రభుత్వం రైతులనీ అన్ని విధాల ఆదుకుంటుందని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 1800 రూపాయలకు ధాన్యం కొనుగోలు చేసి,నాలుగు నుంచి ఐదు గంటల సమయంలోనే రైతులఅకౌంట్ లో నగదు జమ అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నాయకులు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో తెనాలి మండల జనసేన ఉపాధ్యక్షులు మల్లవరపు ఆనంద్, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పునీత శౌరీమహోత్సవాలలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు




నాదెండ్లడిసెంబర్ 1లక్ష్యం న్యూస్ మండలం లోని మల్లాయపాలెం గ్రామంలోగుంటూరు బిషప్ భాగ్యరావు ఆద్వర్యంలో పునీత శౌరివారి మహోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని అక్కడ నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రార్థన మందిరం శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ భాగ్యరావు ఆశీస్సులు అందరికీ ఉండాలని వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమం మల్లాయపాలెంలో చేయటంతో ఈ నేల పునీతం అయినట్టు తెలిపారు. ప్రార్థన మందిరం ఏర్పాటు చేయటం ఒక మంచి కార్యక్రమంగా దానిని పూర్తి చేయటానికి కొంతమేరకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రత్తిపాటి తెలియజేశారు. అరాచకాలు, అక్రమాలు జరుతున్న సమయంలో ఎదురొడ్డి అండగా నిలబడిన అంబేద్కర్ యూత్ కు అభినందనలు తెలిపారు. భాగ్యరావు సందేశాలతో యేసుప్రభు వారి బోధనలతో మంచి మార్గంలో పయనించి, సుఖశాంతులతో, మంచి ఆరోగ్యతోటి, మంచి అభివృద్ధి చెందాలని యేసుప్రభుని వేడుకుంటున్నానని ప్రత్తిపాటి అన్నారు.

# కొత్త రైలు మార్గం వెళ్లే గ్రామాలను "అమరావతి"లో కలపాలి.

**పెదకాకాని, డిసెంబర్ 1.లక్ష్యం లక్ష్యం న్యూస్ :**

రాజధాని అమరావతి లో పెదకాకాని మండలం, పెదకాకాని, వెనిగండ్ల, కొప్పురావూరు,నంబూరు తాడికొండ మండలం తాడికొండ, కంతేరు గ్రామాలను కలపాలి. అటు విశాఖపట్టణం వైపునుంచి, ఇటు చిత్తూరువైపు నుంచి వస్తున రైళ్ళగాక, తెలంగాణ రాష్ట్రం ఖమ్మంజిల్లా ఎర్రు బాలెం నుంచి పెదకాకాని మండలం నంబూరు – వెలగపూడికి కొత్తరైలు మార్గం వస్తున్న దృష్ట్యా కొత్త రైలు మార్గం వెళ్ళే పరిధిలోని ఈ గ్రామాలను రాజధాని అమరావతి లో కలపటం అత్యంత ఆవశ్యక – మైన విష్యం. రాష్ట్రప్రభుత్వం ఈదిశగా అడుగులేసి కొత్తరైలు మార్గం పరిధిలో ఉన్న పెద కాకాని, నంబూరు, వెనిగండ్ల, కొప్పురావూరు, తాడికొండ, కంతేరు గ్రామాలను అమరావతిలో విలీనం చేయాలి. ఇది ప్రాంతవాసులు చిరకాల విన్నపము

# ఆన్లైన్ లో శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ సేవలు




విశాఖపట్నం, డిసెంబరు 01.(లక్ష్యం న్యూస్) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశములు ప్రకారం కమీషనరు, దేవదాయ శాఖ వారి సూచనలను అనుసరించి శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థము దేవస్థానము నందు దర్శనములు, అభిషేకములు ఇతర సేవలు బుకింగులు అదేవిధముగా ప్రసాదముల టోకెన్ల విక్రయములు ఆన్ లైన్ ద్వారా అందుబాటులో ఉంచుట జరిగినది. ఆన్ లైన్ ద్వారా వివిధ సేవలు, దర్శనములు టిక్కెట్స్ మరియు ప్రసాదము టోకెన్లు బుక్ చేసుకొనగలరని భక్తులకు తెలియజేయడమైనది. సదరు ఆన్ లైన్ %ఒఒఒ.ఖజూవఎ-జూశ్రీవం.ఖజూ.స్త్రశీఙ.ఱఅ%, వాట్స్ అప్ నెంబరు 9552300009 ద్వారా బుక్ చేసుకొనవచ్చును. అదేవిధముగా భక్తులు వివిధ సేవల రుసుములను మరియు అన్నదానం, శాశ్వత పూజలు, విరాళములను క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, గూగుల్ పే, ఫోన్ పే, బారత్ పే ద్వారా చెల్లించవచ్చును మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారా ఈ దేవస్థానము నందు %ూూ% మెషీన్లు ఏర్పాటు చేయడమైనది.కావున భక్తులు అందరు సదరు సౌకర్యములను సద్వినియోగము చేసుకోనవలసినదిగా కోరడమైనది.మార్గశిర మాసం సందర్భంగా కొనసాగుతున్న భక్తుల రద్దీ.భక్తుల సౌకర్యార్థం అని శాఖలు సమన్వయంతో ఉన్నాయి అని ఆలయ ఈవో తెలిపారు.

# పేకాట రాయుళ్లపై పంజా విసిరిన ఎస్సై జి అనిల్ కుమార్

**చిలకలూరిపేట డిసెంబర్ 1 లక్ష్యం న్యూస్**



రూరల్ మండల పరిధిలోనికావూరు గ్రామం లో కోత ముక్క ఆడుతున్నరని వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ జి అనిల్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుండి 4500/– నగదు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా బొప్పుడి గ్రామ పరిధిలో కొత్త ముక్క ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2800/– రూపాయలను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. రూరల్ మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే స్థానిక ప్రజలు మాకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.